



ఆర్ఎన్ఐ/2009/ 28733 స్థాపితం : 2003

# ఆంధ్రనాడు
తెలుగు దినపత్రిక

సంపుటి : 22 సంచిక: 282 తిరుపతి తేది :ఆదివారం 05 అక్టోబర్ 2025 పేజీలు : 08 ధర : రూ.6 PUBLISHED FROM TIRUPATI, CHITTOOR, ANNAMAIAH, ANANTHAPUR DISRICTS

## అక్టోబర్ 8 నుంచి బ్రిటన్ ప్రధాని
# కీర్ స్టార్మర్ భారత పర్యటన

- యూకే ప్రధాని అయ్యాక స్టార్మర్‌కు ఇదే తొలి అధికారిక భారత పర్యటన
- ముంబైలో ప్రధాని నరేంద్ర మోదీతో ఉన్నత స్థాయి సమావేశం
- వాణిజ్యం, రక్షణ, సాంకేతిక రంగాలపై ప్రధానంగా చర్చలు
- గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో ప్రసంగించనున్న ఇద్దరు ప్రధానులు
- గత జులైలో మోదీ యూకే పర్యటనకు కొనసాగింపుగా ఈ భేటీ



న్యూఢిల్లీ -ఆంధ్రనాడు, అక్టోబర్ 04

భారత్, యూకే మధ్య ద్వైపాక్షిక సంబంధాలను మరింత పటిష్ఠం చేసే దిశగా మరో కీలక అడుగు పడనుంది. బ్రిటన్ ప్రధానమంత్రి కీర్ స్టార్మర్ వచ్చే వారం భారత్‌లో పర్యటించనున్నారు. ప్రధాని నరేంద్ర మోదీ ఆహ్వానం మేరకు ఆయన అక్టోబర్ 8 నుంచి రెండు రోజుల పాటు ఇక్కడ అధికారిక పర్యటన చేపట్టనున్నారని భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ శనివారం ఒక ప్రకటనలో వెల్లడించింది. యూకే ప్రధానిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత కీర్ స్టార్మర్ భారత్‌కు రావడం ఇదే ప్రథమం. ఈ పర్యటనలో భాగంగా అక్టోబర్ 9న ముంబైలో ప్రధాని మోదీ, స్టార్మర్ మధ్య ఉన్నత స్థాయి సమావేశం జరగనుంది. ఇరు దేశాల మధ్య కుదిరిన 'సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యం' పురోగతిని ఇరువురు నేతలు సమీక్షించనున్నారు. 'విజన్ 2035' రోడ్‌మ్యాప్‌లో భాగంగా వాణిజ్యం, పెట్టుబడులు, రక్షణ, భద్రత, సాంకేతికత, వాతావరణ మార్పులు, విద్య, ఆరోగ్యం వంటి కీలక రంగాల్లో సహకారంపై చర్చిస్తారు. ముఖ్యంగా, - మిగతా 2లో..




## ఆటో డ్రైవర్ల కోసం
# సంక్షేమ బోర్డు

- 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకం ప్రారంభం..
- ఒక్కో డ్రైవర్‌కు రూ. 15,000 చొప్పున ఆర్థిక సాయం
- మొత్తం 2.90 లక్షల మంది లబ్ధిదారులకు రూ. 436 కోట్లు విడుదల
- సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా శ్రీకారం
- ఆగస్టు 15న ఇచ్చిన హామీని నెరవేర్చిన కూటమి ప్రభుత్వం
- ఆధార్ నంబర్‌తో ఆన్‌లైన్‌లో స్టేటస్ తెలుసుకునే సౌకర్యం
- ఆ దుష్టులు మళ్లీ వస్తే అన్నీ పీకేస్తారు: చంద్రబాబు
- ఉబర్ తరహా యాప్.. సంక్షేమ బోర్డు

విజయవాడ-ఆంధ్రనాడు, అక్టోబర్ 04

ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం మరో హామీని నెరవేర్చింది. రాష్ట్రంలోని ఆటో, ట్యాక్సీ, మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఉద్దేశించిన 'ఆటో డ్రైవర్ల సేవలో' పథకాన్ని శనివారం ఘనంగా ప్రారంభించింది. ఈ పథకం కింద అర్హులైన ప్రతి డ్రైవర్‌కు ఏటా రూ.15,000 ఆర్థిక సాయాన్ని అందించనున్నారు. విజయవాడ సింగ్‌నగర్‌లోని - మిగతా 2లో..





# మీ సొమ్ము మీరు తీసుకోండి


- బ్యాంకుల వద్ద రూ. 1.82 లక్షల కోట్ల అన్ క్లెయిమ్డ్ ఆస్తులు..
- 'మీ సొమ్ము - మీ హక్కు' పేరుతో నిర్వహిస్తున్న కార్యక్రమంలో పాల్గొన్న నిర్మలా సీతారామన్
- పౌరులకు అధికారులు అవగాహన కల్పించాలి
- ప్రజలు సరైన పత్రాలతో వచ్చి తమ సొమ్ము తీసుకోవాలని సూచన

న్యూఢిల్లీ -ఆంధ్రనాడు, అక్టోబర్ 04

బ్యాంకులు, నియంత్రణ సంస్థల వద్ద రూ. 1.82 లక్షల కోట్ల విలువైన ఆర్థిక వనరులు ఎటువంటి క్లెయిమ్ చేయబడకుండా నిలిచిపోయాయని, ఆయా సంస్థలు వాటిని అర్హులకు చేరేలా చూడాలని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శనివారం నాడు సూచించారు. గుజరాత్ గాంధీనగర్‌లో మూడు నెలల పాటు జరగనున్న 'మీ సొమ్ము - మీ హక్కు' అనే కార్యక్రమంలో ఆమె ప్రసంగిస్తూ, అవగాహన, ప్రచారం, కార్యాచరణ అనే మూడు అంశాలపై దృష్టి సారించాలని కోరారు. సదరు నిధులకు సంబంధించిన క్లెయిమ్‌లు పరిష్కరించబడని - మిగతా 2లో..

## ఇవ్వని హామీ కూడా
# అమలు చేశాం

- విజయనగరంలో పథకాన్ని ప్రారంభించిన హోంమంత్రి అనిత
- జిల్లాలో రూ. 3.38 కోట్లు విడుదల చేసిన ప్రభుత్వం
- ఆటోలో ప్రయాణించి, ఖాకీ చొక్కా ధరించిన మంత్రి
- ఎన్నికల హామీ కాకపోయినా అమలు చేస్తున్నట్లు వెల్లడి




అమరావతి-ఆంధ్రనాడు, అక్టోబర్ 04

మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం వల్ల నష్టపోతున్న ఆటో డ్రైవర్లను ఆదుకునేందుకు ఏటా రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం అందించే 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకాన్ని ఏపీ కూటమి ప్రభుత్వం నేడు ప్రారంభించింది. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర చీఫ్ మాధవ్ శనవారం ఈ పథకాన్ని లాంఛనంగా ప్రారంభించారు. దీనిపై రాష్ట్ర హోంమంత్రి వంగలపూడి అనిత సోషల్ మీడియాలో స్పందించారు. ఇచ్చిన హామీలు అమలు చేయడమే కాకుండా, - మిగతా 2లో..



# క్షేత్రస్థాయిలో కూటమి నేతలతో కలిసి పనిచేయాలి

- త్వరలో జిల్లాల పర్యటనలు
- డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్

అమరావతి-ఆంధ్రనాడు, అక్టోబర్ 04

త్వరలో జిల్లాల పర్యటనలు చేయనున్నట్లు డిప్యూటీ సిఎం పవన్‌కల్యాణ్ ప్రకటించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం పార్టీ ఎంపి, ఎమ్మెల్యేలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నామినేటెడ్ పోస్టులపై ఎమ్మెల్యేల అభిప్రాయాలను, క్షేత్రస్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం పవన్‌కల్యాణ్ మాట్లాడుతూ.. పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా చర్యలు చేపట్టాలని ఎంపి, ఎమ్మెల్యేలకు సూచించారు. క్షేత్రస్థాయిలో కూటమి నేతలతో కలిసి పనిచేయాలని ఆయన ఆదేశించారు. ఎక్కడైనా అభిప్రాయ భేదాలు తలెత్తితే ఎప్పటికప్పుడు పరిష్కరించుకోవాలన్నారు. నియోజకవర్గాల్లో పెండింగ్ హామీలు, ప్రధాన సమస్యలను తన దృష్టికి తీసుకురావాలన్నారు. నిత్యం జనాల్లో ఉండేలా కార్యక్రమాలు రూపొందించుకోవాలని పవన్‌కల్యాణ్ సూచించారు.

## అక్టోబర్ 8 నుంచి బ్రిటన్ ప్రధాని

# కీర్ స్టార్మర్ భారత పర్యటన

(మొదటి పేజీ తరువాయి)

ఇరు దేశాల ఆర్థిక భాగస్వామ్యానికి మూలస్తంభంగా భావిస్తున్న 'సమగ్ర ఆర్థిక, వాణిజ్య ఒప్పందం' (సెటా) ద్వారా లభించే అవకాశాలపై వీరు ప్రముఖ వ్యాపారవేత్తలు, పారిశ్రామికవేత్తలతోనూ సంప్రదింపులు జరుపుతారు. పర్యటనలో భాగంగా ఇరువురు ప్రధానులు ముంబైలో జరిగే 6వ గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్‌లో పాల్గొని కీలక ప్రసంగాలు చేస్తారు. ఈ కార్యక్రమం సందర్భంగా పారిశ్రామిక నిపుణులు, ఆవిష్కర్తలతోనూ భేటీ కానున్నారు. ప్రాంతీయ, అంతర్జాతీయ ప్రాధాన్యత ఉన్న అంశాలపై కూడా తమ అభిప్రాయాలను పంచుకోనున్నారు. గత జులై 23–24 తేదీల్లో ప్రధాని మోదీ యూకేలో పర్యటించిన సంగతి తెలిసిందే. ఆ పర్యటనలో కుదిరిన ఒప్పందాలకు, చర్చలకు కొనసాగింపుగా స్టార్మర్ పర్యటన జరగనుంది. ఆ సమయంలో ఇరు దేశాల మధ్య చరిత్రాత్మక 'సెటా' ఒప్పందం కుదిరింది. అలాగే, రక్షణ ఉత్పత్తుల సహ–రూపకల్పన, సహ–అభివృద్ధి, సహ–ఉత్పత్తిని ప్రోత్సహించేందుకు 'రక్షణ పారిశ్రామిక రోడ్‌మ్యాప్'కు కూడా ఇరు దేశాలు ఆమోదం తెలిపాయి. తాజా పర్యటనతో భారత్–యూకేల మధ్య భవిష్యత్ భాగస్వామ్యం మరింత దృఢంగా మారుతుందని విదేశాంగ శాఖ విశ్వాసం వ్యక్తం చేసింది.

## మీ సొమ్ము
# మీరు తీసుకోండి

(మొదటి పేజీ తరువాయి)

కారణంగా, అవి సరైన లబ్ధిదారులకు చేరకుండా ఉన్నాయని ఆమె తెలిపారు. బ్యాంకు డిపాజిట్లు, బీమా, ప్రావిడెండ్ ఫండ్, షేర్లు మొదలైన రూపాల్లో ఈ నిధులు బ్యాంకులు, ఇతర నియంత్రణ సంస్థల వద్ద ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. ప్రజలు అవసరమైన పత్రాలతో వచ్చి తమ సొమ్మును తిరిగి పొందాలని ఆమె సూచించారు. ఈ విషయంలో ప్రభుత్వం కేవలం సంరక్షకుడి పాత్ర పోషిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఎవరూ క్లెయిమ్ చేయని నగదు దీర్ఘకాలంలో ఒక సంస్థ నుంచి మరొక సంస్థకు బదిలీ అవుతూ ఉంటుందని నిర్మలా సీతారామన్ వివరించారు. బ్యాంకుల నుంచి ఆర్బీఐకి, సెబీ నుంచి మరో సంస్థకు ఇలా నగదు మారుతుందని ఆమె తెలిపారు. క్లెయిమ్ చేసుకోని ఆర్థిక వనరుల కోసం ప్రభుత్వం 'ఉద్గమ్' పోర్టల్‌ను అందుబాటులోకి తెచ్చిందని, దీని ద్వారా పౌరులు తమ సొమ్మును క్లెయిమ్ చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు. పౌరులు తమ సొమ్మును క్లెయిమ్ చేసుకునేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత బ్యాంకు అధికారులపై ఉందని నిర్మలా సీతారామన్ నొక్కి చెప్పారు. అవసరమైతే బ్యాంకులు గ్రామాల్లో ప్రత్యేక స్టాల్స్‌ను ఏర్పాటు చేయాలని సూచించారు. క్లెయిమ్ చేయని మొత్తాన్ని అర్హులకు చేరేలా అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కేంద్ర మంత్రి విజ్ఞప్తి చేశారు.

## ఇవ్వని హామీ కూడా
# అమలు చేశాం



(మొదటి పేజీ తరువాయి)

ఇవ్వని హామీ కూడా అమలు చేసి ఆటోడ్రైవర్లను ఆదుకుంటున్నామని చెప్పారు. "గత ఏడాదిన్నరగా పేదల సేవలో తరిస్తున్న ఎన్డీయే కూటమి ప్రభుత్వం... ఇప్పుడు ఆటో డ్రైవర్లకు ఇవ్వని హామీని కూడా అమలు చేసి వారి కష్టాలు తీరుస్తోంది. రాష్ట్రంలో మహిళకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం వల్ల ఆటోడ్రైవర్లు నష్టపోతారన్న ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆటోడ్రైవర్లకు ఏడాదికి రూ.15 వేలు ఆర్థిక సాయం పథకాన్ని ప్రవేశపెట్టారు. ఇప్పటికే ఎన్నికల్లో ఇచ్చిన సూపర్ 6 హామీలు అమలుతో ప్రజల చేత సూపర్ హిట్ అనిపించుకుంటున్న ప్రభుత్వం... ఇప్పుడు రాజకీయాలకు అతీతంగా ఆటోడ్రైవర్లకు సేవలో పథకాన్ని అమలు చేస్తోంది. విజయనగరంలో నిర్వహించిన 'ఆటోడ్రైవర్ల సేవలో' కార్యక్రమ ప్రారంభోత్సవంలో పాల్గొనడం జరిగింది. విజయనగరం జిల్లాలో ఆటోడ్రైవర్ల కోసం విడుదల చేసిన రూ.3 కోట్ల 38 లక్షల 70 వేల చెక్కును ఆటోడ్రైవర్లకు అందించడం జరిగింది. అంతకుముందు విజయనగరం జిల్లా పరిషత్ అతిథి గృహం నుండి ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ఆటోలో ప్రయాణించాను. కష్టానికి, శ్రామికశక్తికి ప్రతిరూపమైన ఖాకీ షర్ట్ వేసుకోవడం గౌరవంగాఅనిపించింది. కార్యక్రమంలో విజయనగరం ఎమ్మెల్యే అదితి గజపతి, తూర్పు కాపు కార్పొరేషన్ ఛైర్మన్ యశస్విని, బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ, జిల్లా కలెక్టర్ రామ్ సుందర్ రెడ్డి పాల్గొన్నారు" అని అనిత తన పోస్టులో వివరించారు.

# మిథున్ రెడ్డి బెయిల్ రద్దు చేయండి

### - హైకోర్టులో సిట్ పిటిషన్

అమరావతి – ఆంధ్రనాడు, అక్టోబర్ 4

మద్యం కేసు నిందితుడైన రాజంపేట ఎంపి పివి మిథున్ రెడ్డికి విజయవాడ ఎసిబి కోర్టు ఇచ్చిన బెయిల్‌ను రద్దు చేయాలని కోరుతూ సిఐడి ఆధ్వర్యంలోని సిట్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. గత నెల 29న ఎసిబి కోర్టు ఇచ్చిన తీర్పును కొట్టేయాలని కోరుతూ సిఐడి అదనపు ఎస్పి శుక్రవారం పిటిషన్ దాఖలు చేశారు. దీనిని సోమవారం జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప విచారణ జరపనున్నారు. ఎసిబి కోర్టు ఇచ్చిన రెగ్యులర్ బెయిల్ ఉత్తర్వుల్లో చట్టపరమైన లోపాలున్నాయని అన్నారు. ఎసిబి కోర్టులో మిథున్ రెడ్డి వేసిన పిటీషన్‌లో తన నేర చరిత్ర వివరాలు పేర్కొనకపోవడాన్ని తీవ్రంగా పరిగణించాలని కోరారు. బెయిల్ పిటిషన్ కొట్టివేసిన 10 రోజులకే ఎసిబి కోర్టు రెగ్యులర్ బెయిల్ ఇవ్వడాన్ని తప్పుపట్టారు. సుప్రీంకోర్టు తీర్పుల మేరకు చార్జిషీట్ దాఖలు చేయడమన్నది పరిస్థితుల్లో మార్పుగా పరిగణించడానికి వీల్లేదని అన్నారు. చట్ట నిబంధనలు, సుప్రీంకోర్టు తీర్పులను ఎసిబి కోర్టు తప్పుగా అన్వయించిందని తెలిపారు. బెయిల్ మంజూరు చేయడానికి ఎసిబి కోర్టు చెప్పిన కారణాలు సహేతుకంగా లేవని, ఇచ్చిన తీర్పు పరస్పర విరుద్ధంగా ఉందని చెప్పారు.

# ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు



(మొదటి పేజీ తరువాయి)

మాకినేని బసవపున్నయ్య స్టేడియంలో జరిగిన కార్యక్రమంలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ బటన్ నొక్కి నిధులను విడుదల చేశారు. ఈ కార్యక్రమానికి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్‌లు ఉండవల్లి నుంచి ప్రత్యేకంగా ఆటోలో ప్రయాణించి వేదిక వద్దకు చేరుకోవడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి నారా లోకేశ్, కూటమి నాయకులను మంగళగిరి చేనేత కండువాలతో సత్కరించారు. తమ అభిమాన నాయకులను చూసేందుకు మంగళగిరి నుంచి ప్రజలు, యువత పెద్ద సంఖ్యలో తరలివచ్చారు.

ఈ పథకం ద్వారా తొలి విడతలో రాష్ట్రవ్యాప్తంగా మొత్తం 2,90,669 మంది డ్రైవర్లకు లబ్ధి చేకూరనుంది. వీరిలో 2,64,197 మంది ఆటో డ్రైవర్లు, 20,072 మంది ట్యాక్సీ డ్రైవర్లు, 6,400 మంది మ్యాక్సీ క్యాబ్ డ్రైవర్లు ఉన్నారు. ఇందుకోసం ప్రభుత్వం రూ. 436 కోట్లను నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలో లేనప్పటికీ, మహిళల కోసం ఉచిత బస్సు ప్రయాణం కల్పించే 'స్త్రీశక్తి' పథకాన్ని ప్రారంభించినప్పుడు ఆటో డ్రైవర్లను ఆదుకుంటామని ఆగస్టు 15న సీఎం చంద్రబాబు హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారమే ఇప్పుడు ఈ పథకాన్ని అమలు చేశారు. లబ్ధిదారులు తమ దరఖాస్తు స్టేటస్‌ను ఆన్‌లైన్‌లో సులభంగా చెక్ చేసుకునే అవకాశాన్ని ప్రభుత్వం కల్పించింది. ఆధార్ నంబర్ ఉపయోగించి అధికారిక వెబ్‌సైట్‌లో వివరాలు తెలుసుకోవచ్చు. ఒకవేళ డబ్బులు జమ కాకపోయినా లేదా జాబితాలో పేరు లేకపోయినా, అవసరమైన పత్రాలతో సమీపంలోని గ్రామ, వార్డు సచివాలయాల్లో సంప్రదించి మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని అధికారులు సూచించారు.

**ఆ దుష్టులు మళ్లీ వస్తే అన్నీ పీకేస్తారు: సీఎం చంద్రబాబు**

రాష్ట్రంలో గత పాలకులు సృష్టించిన విధ్వంసం నుంచి రాష్ట్రాన్ని గట్టెక్కించామని, అలాంటి దుష్టులు మళ్లీ అధికారంలోకి వస్తే ప్రజలకు మిగిలినవి కూడా పీకేస్తారని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. అలాంటి వారి పాలన రాష్ట్రానికి ఇక వద్దని, ప్రజలే వారిని తిరస్కరించాలని ఆయన పిలుపునిచ్చారు. శనివారం జరిగిన 'ఆటోడ్రైవర్ల సేవలో' కార్యక్రమంలో పాల్గొన్న ఆయన, ఆటో, మ్యాక్సీ క్యాబ్, ట్యాక్సీ డ్రైవర్లను ఉద్దేశించి ప్రసంగించారు.
పేదల సంక్షేమ పథకాల్లోనూ డబ్బులు దోచుకున్న వారు రాజకీయాలకు పనికిరారని, ప్రజలకు చెడు జరగకుండా కాపాడుకోవడమే నిజమైన పండుగని అన్నారు. అవే మనకు ఈ దసరా, దీపావళి పండుగల పాఠాలు. మనకు ఇక ఈ వైకుంఠపాళి వద్దు అని పేర్కొన్నారు. మీకు మంచి చేసిన కూటమి ప్రభుత్వం గురించి పది మందికి చెప్పండి అని సీఎం చంద్రబాబు ఆటో డ్రైవర్లకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం డ్రైవర్లకు అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. 'ఆటోడ్రైవర్ల సేవలో' పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 2,90,669 మంది అర్హులైన డ్రైవర్ల బ్యాంకు ఖాతాల్లోకి రూ.436 కోట్లను నేరుగా జమ చేసినట్లు ప్రకటించారు. డబ్బులు ఖాతాలో పడ్డాయో లేదో చూసుకోవాలని ఆయన కోరగా, ఆటోడ్రైవర్లు తమ సెల్‌ఫోన్లలో వచ్చిన బ్యాంకు మెసేజ్‌లను చూపిస్తూ ఆనందం వ్యక్తం చేశారు. ఏ ఒక్కరికైనా సాంకేతిక కారణాలతో డబ్బు జమ కాకపోతే, అర్హతలను పరిశీలించి వెంటనే జమ చేస్తామని హామీ ఇచ్చారు.

**ఉబర్ తరహా యాప్.. సంక్షేమ బోర్డు**

ఆటో డ్రైవర్ల కష్టాలను తీర్చేందుకు టెక్నాలజీని వినియోగిస్తామని చంద్రబాబు తెలిపారు. వారి కోసం ఉబర్ తరహాలో ఒక ప్రత్యేక యాప్‌ను రూపొందించి, బుకింగ్‌లు సులభంగా లభించేలా చూస్తామన్నారు. దీనికోసం ఒక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి, ఆటో స్టాండుల వద్ద పడిగాపులు కాయాల్సిన అవసరం లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. డ్రైవర్ల భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు 'ఆటో డ్రైవర్ల సంక్షేమ బోర్డు'ను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. క్రమశిక్షణతో మెలిగి, ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం ద్వారా పర్యాటక రంగ అభివృద్ధికి సహకరించాలని డ్రైవర్లకు సూచించారు.

**గత పాలనపై విమర్శలు.. కూటమి పాలనపై ప్రశంసలు**

గత ప్రభుత్వ హయాంలో రాష్ట్రంలో వ్యవస్థలన్నీ నిర్వీర్యం అయ్యాయని, పాలన పూర్తిగా స్తంభించిపోయిందని చంద్రబాబు విమర్శించారు. రోడ్లన్నీ గుంతలమయంగా మారి, డ్రైవర్ల సంపాదనంతా రిపేర్లకే పోయేదని గుర్తుచేశారు. అన్యాయంగా జరిమానాలు వేసి వేధించారని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 16 నెలల్లోనే 23 వేల కిలోమీటర్ల రోడ్లను మరమ్మతులు చేసి, గుంతలు లేని రోడ్లను అందించామన్నారు. పేదల ఆకలి తీర్చే అన్నా క్యాంటీన్లను కూడా గత పాలకులు మూసివేశారని, తాము వాటిని పునఃప్రారంభించి రూ.5కే నాణ్యమైన భోజనం అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో దశలవారీగా అన్ని వాహనాలను ఎలక్ట్రిక్ వాహనాలుగా మార్చేందుకు ప్రణాళికలు రచిస్తున్నామని, ఇందుకు ప్రభుత్వం పూర్తి సహకారం అందిస్తుందని స్పష్టం చేశారు. డబుల్ ఇంజిన్ సర్కారుతోనే రాష్ట్రం, కేంద్రంలో అభివృద్ధి సాధ్యమని ఆయన అభిప్రాయపడ్డారు.

# చెరువును తలపిస్తున్న పీలేరు ఆర్టీసీ బస్టాండు

### - రవాణా శాఖ మంత్రి సొంత జిల్లాలో ఇదేం దుస్థితి

పీలేరు– ఆంధ్రనాడు, అక్టోబర్ 4



పీలేరు ఆర్టీసీ బస్టాండు దుస్థితిపై ప్రయాణికులు పెదవి విరుస్తున్నారు. సాక్షాత్తు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి ప్రాతినిధ్యం వహిస్తున్న స్వంత జిల్లా, ఆయన పక్కన నియోజకవర్గ కేంద్రంలోని బస్టాండు అధ్వాన్న స్థితిపై వారు మండిపడబుతున్నారు. పాలకులు, అధికారులు మారినా బస్టాండులో మరమ్మతులు చేపట్టకపోవడం ఏమటని ప్రశ్నిస్తున్నారు. పీలేరులో శనివారం ఉదయం కురిసిన వర్షానికి ఆర్టీసీ బస్టాండు చెరువులా మారింది. ఉదయాన్నే విద్యా, ఉపాధి, వ్యాపాతాల కోసం వివిధ ప్రదేశాలకు వెళదామని బయలుదేరిన ప్రయాణికులు, ఉద్యోగులు, విద్యార్థులకు బస్టాండులో బస్సులు ఎక్కడం కష్టంగా మారింది. పోనీ బస్టాండులోనైనా కాసేపు కూర్చుందామనుకుంటే ప్రయాణీకులు వేచి ఉండేప్రదేశంలోనూ మోకాళ్ల లోతు నీళ్లు చేరడంతో వారు అసహనానికి లోనయ్యారు. దీంతో ప్రభుత్వాలు మారినా పీలేరు బస్టాండు మారడం లేదంటూ వారు ఆవేదన వ్యక్తం చేశారు.

నిత్యం చెరువులా మారుతున్న బస్టాండుచినుకు పడితే పీలేరు ఆర్టీసీ బస్టాండు చెరువును తలపిస్తోంది. బస్టాండు ప్రాంగణంలో నిర్మించిన మురుగునీటి కాలువలు, అండర్ గ్రౌండ్ డ్రైనీజీ వ్యవస్థ పూర్తిగా శిథిలం కావడంతో చిన్నపాటి వర్షం కురిసినా నీరంతా బస్టాండు ప్రాంక్షణంలో నిలిచిపోతుండడంతో ఈ పరిస్థితి తలెత్తుతోంది. దశాబ్ద కాలంగా వర్షం పడిన ప్రతీసారి ఇదే పరిస్థితి నెలకొంటున్నా ఎందుకనో స్థానిక అధికారులుగానీ, ఉన్నతాధికారులు గానీ సమస్య పరిష్కారానికి చొరవ చూపడం లేదు. దీంతోవర్షం పడిన ప్రతిసారీ అటు బస్టాండు ప్రాంగణంలోని దుకాణదారులు, ఇటు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పీలేరులో శనివారం ఉదయం 5 గంటల నుంచి 8.30 గంటల మధ్యలో 84.2 మి.మిల వర్షం కురిసింది. ప్రసుత సీజన్లో ఇదే అత్యధిక వర్షపాతం వర్షం దెబ్బకు ఆర్టీసీ బస్టాండు ప్రాంగణం ఒక్కసారిగా చెరువులా మారిపోయింది. వర్షపు నీటితోపాటు అటు ఆర్టీసీ నల్లగుట్ట, ఇటు వారపు సంత ప్రాంతాల్లోని మురుగునీటి కాలువలు కూడా నిండిపోవడంతో ఆ నీరంతా బస్టాండులోకి చేరింది. బస్టాండులోని మురుగునీటి కాలువలు పూర్తిగా పూడిపోయి ఉండడంతో నీరంతా అక్కడే నిలిచిపోయింది. దీంతో బస్సులు ఎక్కేందుకు, దిగేందుకు ప్రయాణీకులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.దుకాణాలలో కి కూడా నీరు ప్రవేశించడంతో దుకాణదారులు కూడా తమ దుకాణాలను మూసివేయాల్సి వచ్చింది. క్యాంటీన్లో సైతం నీరు అధికంగా నిలిచిపోవడంతో అల్పాహారానికి సైతం ప్రయాణీకులు ఇబ్బందులు పడ్డారు. బస్టాండులో నుంచి బయటకు వచ్చే దారి కూడా పూర్తిగా నీటితో నిండిపోవడంతో కూర్చునే అవకాశం లేక బయటకు రాలేని పరిస్థితి లేక ప్రయాణీకులు అసౌకర్యానికి గురయ్యారు. బస్టాండు ప్రాంగణంలో తమ వాహనాలు పెట్టుకున్న పలువురువాహన యజమానులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. నీరు మోకాళ్ల లోతులో ఉండడం, పార్కు చేసిన ద్విచక్ర వాహనాల టైర్లు మునిగిపోవడంతో వాటిని బయటకు తీసేందుకు నానా కష్టాలు పడ్డారు. అదే విధంగా కార్లు, ఆటోల యజమానస్రీలు కూడా తమ వాహనాల్లోకి ఎక్కడ నీరు చేరుతాయేయోనన్న భయంతో బిక్కుబిక్కుమంటూ గడిపారు. కేవలం బస్టాండు ప్రాంగణంలోనే కాకుండా స్థానిక ఎల్బీఎస్ రోడ్డులోని ఎస్వీ మహల్ థియేటర్ ప్రాంతంలో కూడా మురుగునీటివ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో వర్షపు నీరు రోడ్డుపైనే ప్రవహించింది. తద్వారా అక్కడ కూడా వాహనదారులు, పాదచారులు ఇబ్బందిపడ్డారు. చివరకు డీఎం రోషన్, స్థానిక అగ్నిమాపక సిబ్బంది సాయంతో బస్టాండులో నిలిచిపోయిన నీటినితొలగించాల్సి వచ్చింది. అదే విధంగా వారపు సంతకు వెళ్లే మార్గంలోని వ్యవసాయ శాఖ కార్యాలయం వద్ద కూడా ఇదే పరిస్థితి ఏర్పడింది. కార్యాలయంలోకి ఎక్కడ వర్షపు నీరు ప్రవేశిస్తుందోనన్న వ్యవసాయ శాఖ అధికారులు ఆందోళనపడ్డారు. ఆ ప్రాంతంలోని మురుగునీటి కాలువలను గ్రామ పంచాయతీ పారిశుధ్య సిబ్బంది వర్షంలోనే హుటాహుటిన శుభ్రం చేయడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.
మంత్రి పట్టించుకోవాలంటూ పెరిగిన డిమాండ్‌శనివారం ఉదయం నుంచి పీలేరు బస్టాండు దుస్థితిని పలువురు సామాజిక మాధ్యమాల్లో షేర్ చేసుకోవడంతో జిల్లాలోనే ఉన్న రవాణా శాఖ మంత్రి పీలేరు బస్టాండును పట్టించుకోవాలనే డిమాండ్లు చెలరేగాయి. గతంలో సాక్షాత్తు ఆర్టీసీ ద్వారకా తిరుమలరావు బస్టాండు ప్రాంగణంలో మరమ్మతులు చేస్తామని ప్రకటించినా అది కార్యరూరం దాల్చలేదని, జిల్లాకే చెందిన మంత్రి పట్టించుకోవాలని పలువురు నెటిజన్లు పేర్కొన్నారు.





## గణనాధుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి గీత కడబ



**కాణిపాకం- ఆంధ్రనాడు, అక్టోబర్ 4 :** గణనాధుని సేవలో కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి గీత కడబ. శ్రీ స్వామివారిని దర్శించుకున్న కర్ణాటక హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ గీత కడబ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం చిత్రపటాన్ని అందజేసిన ఏఈఓ ఎస్వి కృష్ణారెడ్డి, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ వాసు, టెంపుల్ ఇన్స్పెక్టర్ బాలాజీ నాయుడు, చిత్తూరు కోర్టు సిబ్బంది తదితరులు ఉన్నారు.

## ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలి



**పీలేరు- ఆంధ్రనాడు, అక్టోబర్ 4:** ఇటీవల అన్నమయ్య జిల్లా నూతన కలెక్టర్‌గా నిశాంత్ కుమార్ బాధ్యతలు చేపట్టడంతో నేడు కలెక్టర్ ఛాంబర్లో జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పాలకుంట శ్రీనివాసులు, బండ కింద మనోహర్, సత్యాల రామకృష్ణ, జి.వెంకటరమణలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువతో సత్కరించి బొకే ఇచ్చి శుభాకాంక్షలు తెలియ జేశారు. అనంతరం కలెక్టర్‌తో వీరు మాట్లాడుతూ... జిల్లాలో ఎస్సీ, ఎస్టీ ప్రజల ఎదుర్కొంటున్న సమస్యల నిమిత్తం నెలలో ఒకరోజు ప్రత్యేకంగా ఎస్సీ, ఎస్టీ గ్రీవెన్స్ సెల్ ఏర్పాటు చేయాలని అదేవిధంగా జిల్లాలో ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు కాంపొజేషన్ సకాలంలో అందడం లేదని, జిల్లాలో పలు మండలాల్లో ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశాలు, పౌర హక్కుల దినోత్సవం సివిల్ రైట్స్ డే నిర్వహించడం లేదని తెలియజేయడంతో కలెక్టర్ సానుకూలంగా స్పందించి ఈనెల 8వ తేదీన జరిగే జిల్లా ఎస్సీ ,ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సమావేశంలో సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసి ఎస్సీ, ఎస్టీ ప్రజల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని తెలియజేశారని వీరు తెలిపారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోర్



**గంగాధర్ నెల్లూరు-ఆంధ్రనాడు,అక్టోబర్ 4 :** తూగుండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నీటి సమస్య ఉండడంతో టిడిపి నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన వెంటనే స్పందించి తాగునీటి కొత్త బోరు డ్రిల్లింగ్ శనివారం తూ గుండ్రం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో బోరు డ్రిల్లింగ్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శ్రీ బాబు, జిల్లా టిఎన్ టియుసి అధికార ప్రతినిధి జీవరత్నం, మాజీ పీహెచ్సీ చైర్మన్ నరసింహనాయుడు, టిడిపి మండల మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి అతేహర్ అలీ, టిడిపిగ్రామ కమిటీ ప్రధాన కార్యదర్శి సంపత్,గ్రామ కమిటీ ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

## శ్యాప్ చైర్మన్‌ను కలిసిన టీఎన్ఎస్ఎఫ్ నాయకుడు



**పలమనేరు -ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** రాష్ట్ర శాప్ చైర్మెన్ రవినాయుడు ను పలమనేరు నియోజకవర్గం టిఎన్ఎస్ఎఫ్ నాయకులు మురళీ శనివారం పుంగనూరుకు విచ్చేసిన సందర్భంగా మర్యాదపూర్వకంగా కలసి సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఎస్ఐడీసీ త్యాగరాజు,గజేంద్రలు కూడా వున్నారు.ఈ సందర్భంగా రవి నాయుడు మాట్లాడుతూ...పలమనేరు నియోజకవర్గంతో పాటు జిల్లా వ్యాప్తంగా తెలుగునాడు విద్యార్థి విభాగాన్ని మరింత ముందుకు తీసుకుపోవాలని మురళిని కోరారు. అదేవిధంగా పార్టీ అనుబంధ సంస్థలలోనూ రానున్న రోజుల్లో మరింత చొరవ చూపాలని అభిప్రాయం వ్యక్తం చేశారు.

# ఆటో డ్రైవర్ల ఖాతాల్లో రూ.15వేలు జమ


### - శాసన సభ్యులు నల్లారి




**పీలేరు- ఆంధ్రనాడు, అక్టోబర్ 4:**డ్రైవర్లకు చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి.అన్నమయ్య జిల్లా పీలేరు ఆటో డ్రైవర్ల సేవలో"పథకంతో ఆటో డ్రైవర్లకు ఏడాదికి 15, 000 వేలు చొప్పున తమ ఖాతాల్లోకి జమచేసి అర్హులైన ఆటో డ్రైవర్లకు ఆర్థికంగా ఆదుకోవడం జరుగుతుందని, పీలేరు నియోజకవర్గ శాసన సభ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి అన్నారు.పీలేరు పట్టణంలోని ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో కూటమి శ్రేణులు ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారుల సమక్షంలో పెద్ద ఎత్తున ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి చేతుల మీదుగా ఆటో డ్రైవర్లకు చెక్కును అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు దసరా కానుకగా ఆటో రిక్షా/మాక్సి క్యాబ్/మోటార్ క్యాబ్ డ్రైవర్లకు "ఆటో డ్రైవర్ల సేవలో..." పథకంతో ఏడాదికి 15000 వేల రూపాయలు వారి ఖాతాల్లో జమ చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 2 లక్షల 90 వేల 234 మందికి గాను ఏడాదికి 435.35 కోట్లతో అర్హులైన ఆటో డ్రైవర్లకు లబ్ధి చేకూర నుందని ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి తెలిపారు.స్వయం శక్తితో చెమటోర్చి కష్టపడే కార్మికులకు ప్రభుత్వం చేయూత నిచ్చి ఆదుకోవడం అభినంద నీయమని అన్నారు.రాష్ట్రంలో ఆర్థికంగా ఎన్ని కష్టాలు ఉన్నా ఆటో డ్రైవర్లకు సంక్షేమం అందించడం కోసం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈ పథకం రూపొందించడం జరిగిందని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, కూటమి నాయకులు, అనుబంధ సంఘాలు, గ్రామ స్థాయి నాయకులు, నియోజవర్గ ఆటో డ్రైవర్లు, నల్లారి అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# రూ.1,61,10,000 చెక్కును విడుదల చేసిన ఎమ్మెల్యే

### పూతలపట్టు అట్టహాసంగా ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం




**ఐరాల-ఆంధ్రనాడు, అక్టోబర్ 4 :** ఐరాల,పూతలపట్టు మండల కేంద్రంలో ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం అట్టహాసంగా నిర్వహించారు. శనివారం ఉదయం రంగంపేట క్రాస్ ఫ్లై ఓవర్ నుండి పూతలపట్టు మండల పరిషత్ కార్యాలయం వరకూ నిర్వహించిన భారీ ఆటో ర్యాలీకి ముఖ్య అతిధిగా విచ్చేసిన పూతలపట్టు శాసన సభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ నియో జకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, ప్రజలు దుశ్శాలువలు, గజ పూలమాలతో ఘనంగా సత్క రించి అపూర్వ స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే మురళీమోహన్ స్వయంగా ఆటో డ్రైవ్ చేసి ఆటో డ్రైవర్లను ఉత్సాహ పరుస్తూ ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ర్యాలీ పూర్తయిన తరువాత పూతలపట్టు మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో ఆటో డ్రైవర్‌లు, వారి కుటుంబ సభ్యులతో సమావేశం నిర్వ హించిన ఎమ్మెల్యే మురళీమోహన్ ఆటో డ్రైవర్‌ల యోగ క్షేమాలను, జీవన పరిస్థితులను, వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం పూతలపట్టు నియోజకవర్గం ఆటో డ్రైవర్‌లు, ట్యాక్సీ డ్రైవర్‌ల దసరా కానుకగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో కూటమి ప్రభుత్వం విడుదల చేసిన రూ.1,61,10,000 చెక్కును నాయకులతో కలిసి విడుదల చేశారు. అనంతరం విజయవాడలో ఏపి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించిన ఆటో డ్రైవర్‌ల సేవలో పథకం వేడుకను ప్రజాప్రతినిధులు, నాయకులు, ఆటో డ్రైవర్లతో కలిసి వీక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మురళీ మోహన్ మాట్లాడుతూ... దసరా కానుకగా ఏపి ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటోడ్రైవర్లకు ఏడాదికి 15 వేలు చొప్పున ఆర్థిక సాయంను అందజేసే ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించి ఆటోడ్రైవర్ల జీవితాల్లో భరోసాను, కొత్త వెలుగును నింపిందని తెలిపారు. ఎన్నికల సమయంలో హామీ ఇవ్వక పోయినప్పటికీ ఆటో డ్రైవర్లను ఆదుకోవాలనే ఉద్దేశంతో ఆటోడ్రైవర్ల సేవలో పథకం ఆర్థిక సాయం అందించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలియజేశారు. వైసిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో డ్రైవర్ల పరిస్థితి కూలీలా మారిపోయినట్లు అయిందని చెప్పారు. ఈ పరిస్థితిని సరిచేసేందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల కోసం సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తానని ప్రకటించారని తెలిపారు. ఆటో డ్రైవర్లు తమ జీవితాలను సాఫీగా, సురక్షితంగా నడిచే విధంగా సంక్షేమ బోర్డు ద్వారా పరిపాలన చేసే అవకాశం సీఎం కల్పించబోతున్నారని చెప్పారు. ఆటో డ్రైవర్లకు దసరా కానుకగా కూటమి ప్రభుత్వం అందించిన ఆర్థిక సాయం పూతలపట్టు నియోజకవర్గంలోనే సుమారు 5 వేల కుటుంబాల్లో ఆనందాన్ని కలిగించిందన్నారు. ప్రజలకు భద్రత, నమ్మకం, భరోసాను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో నడుస్తున్న కూటమి ప్రభుత్వం ఒక్కటే అందిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పూతలపట్టు మండల అధ్యక్షులు దొరబాబు చౌదరి, ఐరాల మండల అధ్యక్షులు గంగారపు హరిబాబు నాయుడు, తవణంపల్లె మండల అధ్యక్షులు వెంకటేష్ చౌదరి, బంగారుపాళ్యం మండల అధ్యక్షులు ఎన్.పి.ధరణీ నాయుడు, యాదమరి మండల అధ్యక్షులు మురార్జీ యాదవ్ మరియు నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## ఆటో డ్రైవర్లు

# కూటమి ప్రభుత్వ గొప్పతనాన్ని చాటాలి

- చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు
- జిల్లా వ్యాప్తగా ఆటో మిత్ర ద్వారా 6777 మంది లబ్ధి రూ.10.16 కోట్ల బ్యాంకు ఖాతాలకు జమ: కలెక్టర్ సుమిత్ కుమార్
- సూపర్ సిక్స్ సూపర్ హిట్ : శాసనసభ్యులు గురుజాల జగన్మోహన్





**చిత్తూరు, కలెక్టరేట్-ఆంధ్రనాడు, అక్టోబర్4:** ఆటో డ్రైవర్లు కూటమి ప్రభుత్వ గొప్పతనాన్ని చాటాలి అని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పేర్కొన్నారు. శనివారం చిత్తూరు లోని నాగయ్య కళాక్షేత్రమునందు చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని ఆటో డ్రైవర్ సేవలో అనే కార్యక్రమంలో జ్యోతి ప్రజ్వలన గావించి కార్యక్రమాలను ప్రారంభించారు ఈ కార్యక్రమంలోజిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు పాల్గొన్నారు, ఈ కార్యక్రమంలో చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్, నగర మేయర్ అముద, చూడ చైర్మన్ కఠారి హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సివిఆర్ రాజన్, మొదలియార్ కార్పొరేషన్ చైర్మన్ త్యాగరాజన్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పార్లమెంట్ సభ్యులు మాట్లాడుతూ...ప్రజలు కూటమి ప్రభుత్వ విధానాలు అర్థం చేసుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ కూటమి ప్రభుత్వ సహకారాన్ని అందిపుచ్చుకోవాలన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ, సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ల నేతృత్వంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తున్న కూటమి ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని తెలిపారు ఆటో డ్రైవర్లు స్వయం కృషితో ఉపాధి సృష్టించుకొని చరిత్ర సృష్టిస్తున్నారని అన్నారు. ఆటో డ్రైవర్ల సమస్యలు తీర్చడం కోసం ప్రభుత్వం అన్ని ప్రణాళికలు సిద్ధంచేసి అమలు చేస్తుందన్నారు. ఈ క్రమంలో కూటమి ప్రభుత్వం అందించిన రూ.15000 ఆర్థిక సాయం కుటుంబ అవసరాల కోసం వినియోగించుకునే అవకాశం లభించిం దన్నారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లకు ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా చూసుకునే బాధ్యత కూటమి ప్రభు త్వానిదని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అర్హులైన వారు లబ్ధిదారుల జాబితాలో లేకపోతే సమస్యను పరిష్కరించి వారిని లబ్ధిదారుల జాబితాలో చేర్చుతామని వివరించారు.ఆటో, మాక్సి, క్యాబ్ డ్రైవర్లు క్రమశిక్షణగా ఉండాలి. ఎక్కడా నిబంధనలు ఉల్లంఘించ వద్దు ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆర్థిక సాయం డ్రైవర్ల ఖాతాల్లో పడ్డాయి ఈరోజు జిల్లాలో అన్ని నియోజకవర్గంలో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమాలు చేపడు తున్నా మని సుమారు 6777 మంది లబ్ధిదారులకు 10.16 కోట్ల రూపాయలు వ్యక్తిగత బ్యాంక్ ఖాతాలకు జమ చేయడం జరిగిందని తెలిపారుఅనంతరం స్థానిక ఎమ్మెల్యే మాట్లాడుతూగత ప్రభుత్వం ఖజానాను ఖాళీ చేసి వెళ్లిన సందర్భంలో కూడా ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సూపర్ సిక్స్ పథకాలను అమలు చేసి సూపర్ హిట్ చేసిందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.అనంతరం చిత్తూరు నియోజకవర్గ పరిధిలోని 1402 మంది లబ్ధిదారులకు రూ 2,10, 30,000 లు మెగా చెక్కును పంపిణీ చేశారు. అనంతరం వర్చువల్ విధానం ద్వారా ముఖ్యమంత్రి ప్రసంగాన్ని సబికలు తిలకించారు అంతకు మునుపు చిత్తూరు గాంధీ విగ్రహం నుండి గొప్ప ర్యాలీ నాగయ్య కళాక్షేత్రం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిటిసి నిరంజన్ రెడ్డి, జడ్పీ సీఈవో రవి కుమార్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

# మీ భద్రత..మా బాధ్యత





**రాయచోటి,పీలేరు- ఆంధ్రనాడు, అక్టోబర్ 4:** అన్నమయ్య జిల్లాలో ప్రజల భద్రత, ముఖ్యంగా మహిళలు, యువత రక్షణ కోసం జిల్లా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ ఆదేశాల మేరకు, శనివారం నాడు జిల్లా వ్యాప్తంగా 'శక్తి' టీమ్‌ల ఆధ్వర్యంలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ముమ్మరంగా జరిగాయి.పోలీసులు ప్రధానంగా సైబర్ నేరాలు, డ్రగ్స్ దుష్ఫలితాలు, మహిళా భద్రతపై దృష్టి సారించారు. ఆర్థిక లావాదేవీల పేరుతో వచ్చే మోసపూరిత కాల్స్, మెసేజ్‌లు, ఓటీపీ ఏపీకే ఫైల్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యక్తిగత సమాచారాన్ని గోప్యంగా ఉంచాలని సూచించారు. గంజాయి, ఇతర మాదక ద్రవ్యాల వల్ల కలిగే తీవ్ర నష్టాలను వివరించి, డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణానికి సహకరించాలని కోరారు. సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలియజేయాలని విజ్ఞప్తి చేశారు. ప్రమాద సమయాల్లో తక్షణ సహాయం అందించే 'శక్తి యాప్' ప్రాముఖ్యతను, దాని వినియోగాన్ని వివరించారు. మహిళలు తమ సమస్యలను ధైర్యంగా చెప్పుకోవడానికి శక్తి టీమ్స్ అందుబాటులో ఉంటాయని తెలిపారు. అత్యవసర సహాయం కోసం 100, 112, 1930 హెల్ప్‌లైన్ నెంబర్లను సంప్రదించాలని ప్రజలకు సూచించారు.ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఐపీఎస్ మాట్లాడుతూ, ప్రజల పూర్తి సహకారంతోనే నేరాలను పూర్తిగా అరికట్టవచ్చని, సురక్షిత సమాజ నిర్మాణానికి తోడ్పడాలని జిల్లా ప్రజలను కోరారు.

## మద్యం తాగి వాహనాలు నడిపిన వారికి జరిమానా

**- 13 మందికి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున, మొత్తం రూ.1,30,000 జరిమానా**

**- చిత్తూరు ట్రాఫిక్ సీఐ లక్ష్మీనారాయణ**



**చిత్తూరు, కలెక్టరేట్-ఆంధ్రనాడు, అక్టోబర్4:** మద్యం సేవించి వాహనాలు నడిపిన 13 మందికి న్యాయమూర్తి ఒక్కొక్కరికి రూ.10వేల చొప్పున, మొత్తం రూ.1,30,000 జరిమానా విధించారని చిత్తూరు ట్రాఫిక్ సిఐ లక్ష్మీనారాయణ తెలిపారు ఈ మేరకు శనివారం సాయంత్రం ట్రాఫిక్ సిఐ విలేకరులతో మాట్లాడారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఆదేశాల మేరకు, చిత్తూరు సబ్ డివిజన్ పోలీస్ ఆఫీసర్ టి. సాయినాథ్ ఆధ్వర్యంలో ట్రాఫిక్క పోలీసులు నిర్వహించిన వాహన తనిఖీల సందర్భంగా మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 13 మంది వ్యక్తులు పట్టుబడ్డారని తెలిపారు. శనివారం మద్యం సేవించి వాహన నడిపి పట్టుబడిన 13 మందిని శనివారం జిల్లా కోర్టులోని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ కోర్టులో ప్రవేశపెట్టగా, న్యాయమూర్తి కుమారి ఉమా దేవి ఒక్కొక్కరికి రూ.10,000 చొప్పున, మొత్తం రూ.1,30,000 జరిమానా విధించారని సీఐ పేర్కొన్నారు.రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, వాటిని తప్పనిసరిగా పాటించకపోతే భారీ జరిమానాలు తప్పవని, మద్యం సేవించి వాహనం నడపడం అత్యంత ప్రమాదకరమని, ఇది వాహనదారుల ప్రాణాలకు మాత్రమే కాకుండా ఇతరుల ప్రాణాలకు కూడా ముప్పు కలిగిస్తుందని ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ కె. లక్ష్మీనారాయణ తెలిపారు.

## దిగ్విజయంగా సాగిన 'ఆటో డ్రైవర్ల సేవలో'

**- మార్కెట్ యార్డ్ నుంచి మదర్ థెరిసా కళాశాల వరకు భారీగా ఆటో ర్యాలీ**

**- ఆటో డ్రైవర్ల ఆనందం...కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు**



**పలమనేరు -ఆంధ్రనాడు, అక్టోబర్ 04 :** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీల లో భాగంగా ఆటో డ్రైవర్ల కు ఆర్థిక చేయుతను అందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం పలమనేరులో దిగ్విజయంగా సాగింది. ఆ మేరకు కూటమి నాయకులతో పాటు అధికార యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం చిత్తూరు డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి జెండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించారు. మార్కెట్ యార్డ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ కు చేరుకుని అంబేద్కర్ కు నివాళులర్పించిన అనంతరం గంగవరం మండలంలోని మదర్ తెరిసా కళాశాల వరకు ర్యాలీ కొనసాగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డ్రైవర్ల కష్టాలు తెలిసిన సీఎం చంద్రబాబు గొప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు. "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ద్వారా ప్రతి ఆటో కార్మికుడికి ఏడాదికి రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏడాది న్నరలోనే అన్ని కార్యక్రమాలు అమలు చేయడం సంతోషించదగ్గ విషయ మన్నారు.చెప్పినవి... చెప్పనివి... చేసి చూపే ఏకైక నాయకుడు చంద్రబాబని.. ఆయన కున్న దూర దృష్టి కారణంగా నేడు రాష్ట్రం అన్ని రంగాలలో పరుగులు పెడుతోందని కొనియాడారు. మనందరి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే మునుముందు కూటమి ప్రభుత్వానికి అందరి మద్దతు ఉండాలని కోరారు.. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, డిఆర్డిఏ పీడీ శ్రీదేవి, ఎంవిఐ మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణ రెడ్డి, ఏఎంసి చైర్మన్ రాజన్న, నాయకులు ఆర్. వి. బాలాజీ, రంగనాథ్, కిషోర్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, ఆనంద, నాగరాజు రెడ్డి,ఆర్బీసీ కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడ్, దీపికా కృష్ణమూర్తి,ఖాజా పీర్,నాగరాజు, రాంబాబు, మదన్, శ్రీధర్, బిఆర్సీ కుమార్, జనసేన నాయకులు దిలీప్ కుమార్, నాగరాజు, సింగిల్ విండో చైర్మన్ లు మరియు డైరెక్టర్లులతో పాటు ఆటో యూనియన్ లీడర్లు మురుగ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

### ఆటో డ్రైవర్లు భద్రతతో పాటు బాధ్యతగా వాహనాలు నడపండి

# ప్రయాణికులకు సేవలందించండి

**- ఎమ్మెల్యే డా. థామస్**



**గంగాధర నెల్లూరు -ఆంధ్రనాడు,అక్టోబర్ 4 :** గంగాధర నెల్లూరు నియోజకవర్గ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రభుత్వ విప్, జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డా. థామస్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. థామస్ మాట్లాడుతూ...సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సమాలోచన చేసి రాష్ట్రంలో ఎన్నికల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చామని, బడ్జెట్ లోటులో ఉన్నా, హామీలు చెప్పినవితో పాటు చెప్పనవి అనగా ఆటో డ్రైవర్లకు సైతం ఏడాదికి రూ. 15 వేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని అందించారని గుర్తు చేశారు. నాయకుడంటే ఇచ్చిన మాటకు కట్టుబడి హామీలను నెరవేర్చే దిశగా ప్రజలకు సేవ చేయాలని, కుల, మత, జాతుల మధ్య చిచ్చుపెట్టి రెచ్చగొట్టే గత నాయకులని మీరు చూశారని.. అలాంటివాళ్లు నాయకులు కాదు.. వారు టెర్రరిస్టులు అని గత ఎమ్మెల్యే నారాయణ స్వామి గురించి మాట్లాడుతూ ఎమ్మెల్యే థామస్ నాయకుడికి సరైన నిర్వచనం చెప్పారు.

ఆటో డ్రైవర్లను ఉద్దేశించి ఎమ్మెల్యే థామస్ మాట్లాడుతూ ....నేను ఆటో వాణ్ణి.ఆటో వాణ్ణి అన్నగారి రూటు వాడ్ని, న్యాయమైన రేటు వాడ్ని, ఎదురులేని ఆటగాడిని, అందమైన పాట గాడిని, మంచోళ్ళకు మంచివాన్ని, తప్పుడోళ్ళ వేటగాడిని, అచ్చమైన తెలుగు వాడిని, మచ్చలేని మనసు వాడిని రా అంటూ భాష సినిమా పాటలు పాడి అలరించి ప్రతి ఒక్క ఆటో డ్రైవరు తమ వాహనాలకు సంబంధిత రికార్డులను, భీమా తదితర మోటారు వాహన చట్టానికి అనుగుణంగా తమ వాహనాలను భద్రత చర్యలతో నడపాలని సూచించారు. ప్రయాణికుల వద్ద న్యాయపరమైన రేట్లు తీసుకోవాలని.. అవకాశమున్నచోట గర్భిణీ స్త్రీలకు, వృద్ధులకు ఉచితంగా సేవలు అందించాలని కోరారు.సూపర్ సిక్స్ పథకాన్ని గత ప్రభుత్వాలు హేళన చేసి మాట్లాడారని, కూటమి ప్రభుత్వంలో అరకతో ఉన్న ప్రతి ఆటో, మ్యాక్స్ క్యాబ్, మోటర్ క్యాబ్ డ్రైవర్లకు.. ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రవేశపెట్టిందన్నారు. ఇందులో భాగంగా జీడి నెల్లూరు నియోజకవర్గంలోని 936 మంది ఆటో డ్రైవర్లకు రూ. 1.40 కోట్ల రూపాయల సొమ్మును



నేడు వారి అకౌంట్లో జమ చేసిందని అన్నారు. గత ప్రభుత్వం లాగా నమ్మించి మోసం చేయలేదని, అర్హత ఉండి లబ్ధి పొందని వారికి సైతం.. త్వరలో మంజూరు చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామిని ఉద్దేశించి మాట్లాడుతూ....నేను అంబేద్కర్ వారసుడు అని గొప్పలు చెబుతూ పాలన కాలాన్ని వృధాగా కాలక్షేపం చేశాడని, నిజమైన అంబేద్కర్ వారసులం కాబట్టే.. ఎక్కడైతే భారత రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి అవమానం జరిగిందో.. అక్కడే గంటల వ్యవధిలో కాంస్య అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేసి పాలాభిషేకం చేసి ఘన నివాళి అర్పించామ నిఇలాంటి అబద్దాలకోరును తరిమి తరిమి కొట్టాలని ఓటర్లకు ప్రత్యేకంగా ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే థామస్ పిలుపునిచ్చారు. సరైన రాజకీయ నాయకుడు లేదు కాబట్టే ఇన్నేళ్లు నీ ఆటలు సాగింది నారాయణస్వామీఇక కాలం చెల్లదు అని మీడియా మూలంగా ఆయనను హెచ్చరించారు. ఏ రోజైతే నువ్వు చనిపోతావో అప్పుడే జీడీ నెల్లూరు నియోజకవర్గానికి నిజమైన స్వాతంత్రం లభిస్తుందని ఘాటుగా ఎమ్మెల్యే థామస్ నారాయణస్వామిని విమర్శించారు.కేంద్రంలోప్రధాని నరేంద్ర మోదీ సంపూర్ణ సహకారంతో రాష్ట్రంలో సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం, జనసేనాని పవన్ కళ్యాణ్ డబుల్ ఇంజన్ పాలనలో మరింతగా రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. జీడి నెల్లూరు నియోజకవర్గంలో సైతం బీజేపీ ఇన్చార్జ్ రాజేంద్రన్, జనసేన ఇన్చార్జ్ యుగంధర్ పొన్న తో కలసి ఎమ్మెల్యేగా మా ముగ్గురి కలయికతో నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్యను నిర్వీర్యం చేయడం తథ్యం అని.. అది అతి తక్కువ సమయంలోనే అని, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికి ఎమ్మెల్యే డా. థామస్ భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జీడి నెల్లూరు నియోజకవర్గంలోని 936 మంది ఆటో డ్రైవర్లకు రూ. 1.40 కోట్ల రూపాయల డిజిటల్ చెక్కును అందజేశారు. దీనిపై ఆటో డ్రైవర్లు థాంక్యు సీఎం అంటూ ప్లకార్డులు చేత పట్టుకుని భారీ ఎత్తున హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, మండల స్థాయి అధికారులు, కూటమి ప్రభుత్వ నాయకులు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు, యూనియన్ నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆటో డ్రైవర్ల సేవలు కార్యక్రమాన్ని విజయవంతం చేయడం తోప్రతి ఒక్క ఆటో కార్మికుడికి.. ఎమ్మెల్యే డా. థామస్ మన స్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.

### బీ.ఆర్ అంబేద్కర్‌ను

# రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవద్దు

**- విగ్రహాల పరిరక్షణకు కొత్త చట్టాలను తీసుకురావాలి**

**- సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలి**

**- చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ... ఎమ్మెల్యే గురజాల**

**- దేవళం పేటలో పర్యటించి, రాజ్యాంగ నిర్మాత విగ్రహాన్ని పరిశీలించిన ఎంపీ ఎమ్మెల్యేలు**

**- దళితుల ఆశాజ్యోతి అంబేద్కర్ విగ్రహానికి నిప్పి పెట్టడాన్ని తీవ్రంగా పరిగణించిన ప్రజాప్రతినిధులు..**

**చిత్తూరు- ఆంధ్రనాడు,అక్టోబర్ 4:** ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని తమ రాజకీయ స్వార్థ ప్రయోజనాలకు వాడుకోవడం మంచిది కాదని చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ హితవు పలికారు.విగ్రహాల పరిరక్షణకు కొత్త చట్టాలను తీసుకొచ్చి, సంఘ విద్రోహ చర్యలకు పాల్పడే వారిని కఠినంగా శిక్షించాలని వారుసూచించారు.గంగాధర నెల్లూరు నియోజకవర్గం, వెదురు కుప్పం మండలం, దేవళం పేటలో



డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టడాన్ని తీవ్రంగా పరిగణించిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్,.. చిత్తూరు పార్లమెంటు అధ్యక్షులు సి.ఆర్.రాజన్, జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండ యాదవ్, వెదురు కుప్పం మండల అధ్యక్షులు లోక నాథ రెడ్డి, యాదవసాధికార జిల్లా అధ్యక్షుడు శ్రీధర్ యాదవ్,మాజీ ఎం.పి.పి.మోహన్ మురళీ కూటమి నాయకులు, కార్యకర్తలు, దళిత సంఘాల నేతలతో కలిసి శనివారం దేవళం పేటలో పర్యటించారు.ముందుగా ఘటనా స్థలాన్ని పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలువేసినివాళు లర్పించారు. ఈ సందర్భంగా చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు, చిత్తూరు ఎమ్మెల్యే గురుజాల జగన్మోహన్ మాట్లాడుతూ.. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడని అన్నారు. ప్రపంచ దేశాలలో ఆయనకున్న కీర్తి ప్రతిష్టలు అనన్య సామాన్యమన్నారు.ఆ మహోన్నత వ్యక్తి విగ్రహానికి నిప్పుపెట్టడం దురదృష్ట కరమన్నార జీడీ నెల్లూరు ఎమ్మెల్యే డాక్టర్ థామస్ వెంటనే స్పందించి, కొత్త విగ్రహాన్ని ఏర్పాటు చేయడం అభినందనీ యమన్నారు.సమాజంలో సామరస్యతను దెబ్బతీయడానికి కొందరు చేస్తున్న కుట్రను ప్రతి ఒక్కరూ తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వం.., పోలీస్ శాఖ కూడా ఇలాంటి సంఘటనలను తీవ్రంగా పరిగణించాలని, నిందితులను కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇవి పునరావృతం కాకుండా పటిష్ఠ చర్యలు తీసుకోవాలని తెలియజేశారు.చిత్తూరు పార్లమెంటు జిల్లా అధ్యక్షుడు సి.ఆర్ .రాజన్ మాట్లాడుతూ సమాజంలో అలజడులు సృష్టించేందుకే వైకాపా నాయకులు మహానుభావుడు అంబేద్కర్ను తమ రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకోవడం, వారి దిగజారుడు రాజకీయాలకు నిదర్శనమని దుయ్య బట్టారు.వారి వ్యూహం ఫలించలేదని.., ఈ విషయాలన్నీ ప్రజలకు తెలుసునన్నారు. రాబోయే రోజుల్లో వైసిపి నేతలకు గుణపాఠం తప్పదు అన్నారు.

# వేడుకగా 'ఆటో డ్రైవర్ల సేవలో' కూటమి ప్రభుత్వం

**- కార్యక్రమానికి ముఖ్యఅతిథిగాశాప్ రాష్ట్ర చైర్మన్ రవి నాయుడు**

**- ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం**

**- రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు ఉద్ఘటన**

**పుంగనూరు- ఆంధ్రనాడు,అక్టోబర్ 4:** పుంగనూరు పట్టణం ట్రావెల్స్ బంగాళా లో ద్వామ పిడి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్ల సేవలో కూటమి ప్రభుత్వం కార్యక్రమం వేడుకగా నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర శాప్ చైర్మన్ రవి నాయుడు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ..కూటమి ప్రభుత్వం ఆటో డ్రైవర్లను చిత్త శుద్ధితో ఆదుకొని అరుహులైన డ్రైవర్ల అందరికి రూ .15000 చెప్పున తమ ఖాతాలో జమచేసి ఆటో డ్రైవర్లకు ఇచ్చిన మాట నిలబెట్టుకున్న మన ప్రియతమ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉప ముఖ్యమంత్రి కొణిజల పవన్ కళ్యాణ్అని సగౌరంగ చెప్తున్నామన్నారు , రాష్ట్ర రవాణా శాఖ మంత్రి మొండిపల్లి రాంప్రసాద్ రెడ్డి సహకారంతో పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జి చల్లా రామచంద్రారెడ్డి నియోజకవర్గం అభివృద్ధికి తమ సహకారాన్ని అధింస్తున్నారు,



ఇచ్చిన మాట నిలబెట్టుకోవడమే కూటమి ప్రభుత్వం లక్ష్యం, ఈ రాష్ట్రంలో ఆటో కుటుంబాలకు మేమే అండగా ఉంటామని ఉద్ఘటించారు.ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లు మాట్లాడు ముఖ్య మంత్రి వర్యులు నారా చంద్రబాబు నాయుడుకి, ఉప ముఖ్య మంత్రి పవన్ కళ్యాణ్‌కి, మంత్రి వర్యులు నారా లోకేష్ బాబుకి, పుంగనూరు నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జి వర్యులు చల్లా బాబురెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమం లో పుంగనూరు పట్టణ అభివృద్ధి కమిటీ నాయకులు సివిరెడ్డి, శ్రీకాంత్, మార్కెట్ కమిటీ చైర్మన్ సమీపతి యాదవ్, మున్సిపల్ కమిషనర్ మధుసూదన్ రెడ్డి, ఏపీవో శుట్లూరు శ్రీనివాసులు పుంగ నూరు సర్కిల్ ఇన్స్పెక్టర్ సుబ్బరాయుడు, పుంగనూరు మండల అధ్యక్షుడు మాధవరెడ్డి, జిల్లా సాంస్కృతి శాఖ ప్రధాన కార్యదర్శి అప్పిరెడ్డి యాదవ్,జనసేన పార్టీ నాయకులు పగడాల రమణ, బిజెపి నాయకులు మానబాల లక్ష్మణ్ కుమార్, తెలుగు యువత అధ్యక్షుడు పాలడుగు రెడ్డప్ప నాయుడు, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకు వెంకటరెడ్డి, ముస్లిం మైనార్టీ నాయకుడు మునీర్ బేగ్, మండల తెలుగు రైతు విభాగ అధ్యక్షుడు జగన్నాథం యాదవ్, జనసేన పట్టణ అధ్యక్షుడు గాజుల నరేష్, రాజంపేట పార్లమెంటరీ కార్యదర్శి సుబ్రహ్మణ్యం రాజు, వాడు మండలా రైతు విభాగ అధ్యక్షుడు, ఆటో డ్రైవర్ యూనియన్ నాయకులు వాసు, విరుపాక్షి, ఇంతియాజ్ భాషా , మార్కెట్ యాడ్ డైరెక్టర్ శంకర్ , మరియు అధికారులు కూటమి ప్రభుత్వం తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీ , బిజెపి పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## అనుమతులున్న క్వారీ జోలికి వెళ్లకండి

**- హెడ్ కానిస్టేబుల్ నాగరాజు**



**బైరెడ్డిపల్లి – ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** మండలంలోని గడ్డూరు గ్రామానికి 2 కిలోమీటర్ల దూరంలో వెంకటేష్ రెడ్డి అనే లీజ్ దారుడు 2019 లో క్వారీ అనుమతి పొంది,పనులు చేపడుతున్నాడు. పనులు ఆపాలి అంటూ స్థానిక గ్రామానికి చెందిన కొంత మంది ప్రజలు వెళ్లి పనులకు ఆటంకం కలిగించడం. యంత్రాల వద్ద కూర్చోవడం పనులు ఆపాలని తరుచుగా గొడవలకు దిగేవారు. ఈ క్వారీ పై పలు ఆరోపణలు వెళ్లడంతో సంబంధిత శాఖలు క్షేత్ర స్థాయిలో పర్యటించి, ఈ క్వారీకి అన్ని అనుమతులున్నాయి. దీని జోలికి వెళ్ళకండని పలు మార్లు గ్రామస్థులకు చెప్పిన వెళ్తూనే ఉన్నారు. ఈ విషియం మై గ్రామస్థులు కోర్టుకు కూడ వెళ్లడం కూడా జరిగింది. కానీ కోర్టులో కూడ లీజ్ దారుడు కు అనుకూలం కావడం జరిగింది. అయిన కొంత మంది వ్యక్తులు ఇబ్బంది పేడుతూనే ఉండటం, పనులు ఆపడం చేస్తున్నారు. ఈ విషియమై లీజు దారుడు బైరెడ్డిపల్లి పోలీసులను ఆశ్రయించగా క్వారీ వద్దకు వెళ్లి, గ్రామస్తులకు నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. క్వారీకి అనుమతులున్నాయి. కోర్టులో తేల్చుకోండి. కానీ పనులు ఆపడం, యజమాని ఇళ్లపై కి వెళ్లడం, దురుసుగా ప్రవర్తించడం వంటి పనులు చేయకండని నచ్చ చెప్పారు. గ్రామస్థులు పోలీస్ స్టేషన్ చేరుకొని నెలకొన్న సమస్యను విన్న వించారు. కూలంకషంగా హెడ్ కానిస్టేబుల్ నాగరాజు చెప్పడంతో గ్రామస్థుల వెనుతిరగారు. స్థానిక గ్రామానికి చెందిన పెద్ద మనిషి పిచ్చిగుండ్ల నారాయనప్ప చెప్పడంతో సమస్య సర్దుమనిగింది. మైనింగ్ నిబంధనలతో పనులు చేసుకొని, బ్లాస్టింగ్ తక్కువ మోతాదులో పెట్టాలని, గ్రామస్థులకు ఇబ్బంది లేకుండా చేసుకోవాలని కోరారు.

## శ్రీనివాసులు రెడ్డి నూతన గృహ ప్రవేశంలో మాజీ ఎమ్మెల్యే వెంకటే గౌడ



**బైరెడ్డిపల్లి – ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** మండల కేంద్రంలోని కడపనత్తంకు వెళ్లే రహదారిలో కడపనత్తం ఎంపీటీసీ శ్రీనివాసులురెడ్డి నూతనంగా ఇల్లు నిర్మించడం జరిగింది. వారి నూతన గృహప్రవేశ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే వెంకటేగౌడ, ఎంపీపీ రెడ్డేప్ప, రాష్ట్ర నాయకులు రెడ్డెమ్మ, కృష్ణమూర్తి, కమ్మనపల్లి సర్పంచ్ రాజప్ప హాజరై శు భాభినందనలు తెలియజేశారు.

## వెండి సహస్త్రధార తట్ట విరాళం



**కార్వేటి నగరం – ఆంధ్రనాడు, అక్టోబర్ 4:** కార్వేటి నగరంలోని శ్రీ రుక్మిణి సత్యభామ సమేత వేణుగోపాలస్వామి ఆలయంలో మూడవ శనివారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. తిరుపతికి చెందిన గుర్రప్ప నాయుడు కుటుంబ సభ్యులు స్వామి వారికి 501 గ్రాములు వెండి సహస్త్రధార తట్ట ను విరాళంగా అందజేశారు. కార్యక్రమంలో ఆలయ అధికారులు సురేష్ కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

## బైరెడ్డిపల్లిలో పురటాసి నెల పూజలు




**బైరెడ్డిపల్లి – ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి వారికి ప్రీతిపాత్రమైన తమిళ్ పురటాసి మాసం మూడవ శనివారం మండల కేంద్రమైన బైరెడ్డిపల్లిలో గాండ్ల కులస్తులు పురోహితులు మురలీధర్ ఆచార్యులు ఆధ్వర్యంలో వైభవంగా తమిళ్ సంప్రదాయం ప్రకారం కలశ స్థాపన, పుణ్యా వచనం, శ్రీ వెంకటేశ్వర స్వామి విగ్రహానికి పంచామృత అభిషేకములు జరిపి స్వామివారికి సుగంధ భరిత పుష్పాలతో స్వామివారిని అలంకరించి తీర్థ ప్రసాదాలు భగవంతునికి నైవేద్యం సమర్పించి భక్తులకు పంపిణీ చేశారు. రామ్మోహన్, మూర్తి, శీను, సుబ్రహ్మణ్యం, గోవిందరాజులు కుటుంబీకులు ఘనంగా పురటాసి మాస పూజలు జరిపారు.

# ఆటో డ్రైవర్లకు అండగా ఎన్డీఏ ప్రభుత్వం

**- ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర శ్రీకాంత్**






**కుప్పం – ఆంధ్రనాడు, అక్టోబర్ 4:** రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అండగా ఎన్డీఏ ప్రభుత్వం ఉంటుందని అందులో భాగంగానే ఆటో డ్రైవర్ల సేవలో అన్న పథకాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రారంభించారని కడ పొలిటికల్ చైర్మన్, ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ అన్నారు. శనివారం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద ఏర్పాటుచేసిన ఆటో డ్రైవర్ల సేవలో పథకాన్ని ప్రారంభించారు. కార్యక్రమానికి అతిథిగా ప్రభుత్వ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, పికేఎం ఉడా చైర్మన్ డాక్టర్ సురేష్ బాబు, కుప్పం డెవలప్మెంట్ అథారిటీ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మర్మత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... శ్రీ శక్తి పథకాన్ని ప్రారంభించినప్పటి నుంచి ఆటో డ్రైవర్లకు ఇబ్బంది కలుగుతుంది అన్న ఆలోచనతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల సేవలో అన్న పథకాన్ని ప్రారంభించారన్నారు. రాష్ట్రంలోని ఆటో డ్రైవర్లకు అండగా ఉండేందుకు ఎన్నికల మేనిఫెస్టోలో లేకపోయినా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్డీఏ ప్రభుత్వం ఆధ్వర్యంలో ప్రతి ఆటో డ్రైవర్‌కు రూ.15 వేలు చొప్పున రాష్ట్రంలోని 2.90 లక్షల మంది ఆటో డ్రైవర్లకు ఆటో సేవా కార్యక్రమం ద్వారా సుమారు రూ. 434 కోట్లు ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించినట్లు తెలిపారు. కుప్పం నియోజకవర్గంలో 575 మంది ఆటో డ్రైవర్లకు రూ.15 వేలు ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు. నేడు పథకం రానివారు సైతం సచివాలయాలు, ఎంపీడీవో కార్యాలయాలు, కడ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కుప్పంలో శనివారం నిర్వహించిన ఆటో సేవా కార్యక్రమంలో భాగంగా కుప్పం చెరువు కట్ట నుండి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఎన్టీఆర్ విగ్రహం వరకు ఆటో డ్రైవర్ మిత్రులతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కృతజ్ఞతలు తెలుపుతూ భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది. కార్యక్రమంలో రెస్కో చైర్మన్ పీజీ ప్రతాప్ కుమార్, కడ సభ్యులు రాజ్ కుమార్, కౌన్సిలర్ జిమ్ దాము, సురేష్, సోమశేఖర్, మైనారిటీ నేత జాకీర్, రెస్కో డైరెక్టర్ అనసూయ, నేతలు గోపీనాథ్, కే.కన్నన్, విశ్వనాథ నాయుడు, రోహిత్, సురేష్, వెంకటరమణ బాబు (నాను), టిడిపి, జనసేన, బిజెపి, నేతలు, కార్యకర్తలు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# ఏఐ, డిజిటల్ టెక్నాలజీలదే భవిష్యత్తు






**చంద్రగిరి – ఆంధ్రనాడు, అక్టోబర్ 4:** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ డిజిటల్ టెక్నాలజీలదే భవిష్యత్తు అని ఐఇఇఇ పిఈస్, పిఈయల్ యస్, ఐఏయస్ జాయింట్ చాప్టర్ చైర్మన్ డాక్టర్ వి ఎస్ కే మూర్తి బలిజపల్లి అన్నారు. చంద్రగిరి మండలం ఏ రంగంపేట సమీపంలోని సాయినాథ్ నగర్‌లో ఉన్న మోహన్ బాబు విశ్వవిద్యాలయంలో శనివారం ఐఈఈఈ పిఇఎస్, పిఈయల్ యస్, ఐఏయస్ జాయింట్ చాప్టర్ హైదరాబాద్ సెక్షన్ వారి ఆధ్వర్యంలో స్టూడెంట్ కాంగ్రెస్ 2025 నిర్వహించారు.జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వి ఎస్ కే మూర్తి మాట్లాడుతూ ఐ ఇఇఇ మూడు సంస్థలు ఒకే వేదిక పైకి వచ్చి విద్యార్థులకు అవకాశాలు కల్పించడం ఎంతో గొప్ప విషయం అన్నారు. సుస్థిర శక్తి రంగంలో ఏఐ డిజిటల్ టెక్నాలజీల ప్రాధాన్యత ఎంతో కీలకంగా మారనున్నదన్నారు. మోహన్ బాబు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ ఆచార్య నాగరాజ రామారావు మాట్లాడుతూ ఆధునిక సమాజానికి అవసరమయ్యే డిజిటల్ టెక్నాలజీలపైన విద్యార్థులు పట్టు సాధించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఏఐ, డిజిటల్ టెక్నాలజీల ప్రాధాన్యతను వివరించారు. ముఖ్య అతిధి కళ్యాణ్ కుమార్ సేన్ (అమెరికా) మాట్లాడుతూ విద్యార్థులు ఇంజనీరింగ్ పునాదులకు అవసరమయ్యే జ్ఞానాన్ని సంపాదించు కోవాలని సూచించారు. దీనిపైన విద్యార్థులు దృష్టి పెట్టాల్సిన విషయంపై వివరించారు. టిసిఎస్ చీఫ్ ఇన్నోవేషన్ ఆఫీసర్ బాళా పెద్దిగారి, ఎడబ్ల్యరీయస్ హైదరాబాదు నుంచి సాయినాథ్ బంధు కవి పరిశ్రమల దృక్పథంను వివరించారు. గ్లోబల్ లీడర్ల ఉపన్యాసాలు, నైపుణ్యాభివృద్ధి విషయాలు, కెరీర్ మెంటరింగ్, నెట్వర్కింగ్ అవకాశాలు విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడ్డాయి. స్టూడెంట్ కాంగ్రెస్ 20 25 ద్వారా మోహన్ బాబు విశ్వవిద్యాలయం ఓ గొప్ప ఇన్నోవేషన్ కేంద్రంగా రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ రామకృష్ణ కప్పగుంటు, వి.బాలప్రసాద్, విద్యార్థులు, పాల్గొన్నారు.


# కల్తీ మద్యం తయారు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలి

**- మద్యం మాఫియా నుంచి ప్రజలను కాపాడుకుందాం - కల్తీ మద్యం తయారును ప్రోత్సాహిస్తున్న రాజకీయ నేతలను బహిష్కరించాలి**
**- కల్తీ మద్యం సూత్రధారులు ఎవరో ప్రజలకు తెలియజేయాలి**
**- కల్తీ మద్యం తయారీని పూర్తిగా అణిచి వేయాలి - ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ**



**బి.కొత్తకోట – ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** అన్నమయ్య జిల్లా మొలకలచెరువులో కల్తీ మద్యం తయారు చేస్తున్న యూనిట్ పై ఎక్సైజ్ శాఖ అధికారులు దాడులు చేసి పెట్టుకోవడం అభినందనీయమని ఇలాంటి మద్యం మాఫియా కఠినంగా శిక్షించాలని, కల్తీ మద్యం తయారీ దారులను ప్రోత్సాహించేవాళ్ళు ఏ రాజకీయ పార్టీలో ఉన్న సరే వారిని ఆ పార్టీ అధిష్టానం తక్షణమే బహిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇలాంటి కల్తీ మద్యం తయారీ వల్ల పేద ప్రజలు, కష్టజీవుల ప్రాణాలు ప్రమాదంలో పడుతున్నాయని. ఈ వ్యవహారానికి నిజమైన సూత్రధారులు ఎవరో ప్రభుత్వము ప్రజలకు తెలియజేయాలని కోరారు. ప్రజల ఆరోగ్యం, ప్రాణ భద్రతకు భంగం కలిగించే కల్తీ మద్యం తయారీని అన్నమయ్య జిల్లాలో పూర్తిగా అణచివేయాలని ఆయన డిమాండ్ చేశారు. అక్రమంగా కల్తీ మద్యం తయారు చేస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని, ఈ అక్రమ కల్తీ మద్యం వలన అనేకమంది చనిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కల్తీ మద్యం స్పిరిట్ తయారు ఇలాంటి సంఘటనపై కఠినంగా చర్యలు ఉండాలని, బెల్ట్ షాపులు అమ్మకాలు జరుపుతున్న వారిపై కఠినంగా చర్యలు రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని డిమాండ్ చేశారు. మదనపల్లితో పాటు జిల్లా అంతటా మద్యం కొనుగోలు షాపుల వద్దనే మద్యం షాపుల యజమానులు మద్యం తాపిస్తున్నారని, ఇలాంటి షాపల లైసెన్స్ లు రద్దు చేసి షాపు యజమానులపై కేసులు నమోదు చేయాలని లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.

## 'ఆటో డ్రైవర్ సేవలో' పథకం ప్రారంభం




**తిరుపతి ప్రెస్ క్లబ్ – ఆంధ్రనాడు, అక్టోబర్ 4:** ఆటో డ్రైవర్స్ సేవ పథకం ప్రారంభించడం సంతోషంగా ఉందని,జిల్లా వ్యాప్తంగా 14 వేల మంది ఆటో డ్రైవర్లు లకు ఈ పథకంతో లబ్ధి పొందుతున్నారని జిల్లా ఇన్చార్జి మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలియజేశారు. ఆటో డ్రైవర్ల సేవ పథకం కింద తిరుపతిలో 2,307 మంది ఆటో డ్రైవర్లు ఎంపిక చేశారని, ఎంపికైన 2,307 మంది డ్రైవర్లకు మూడు కోట్ల నలభై ఆరు లక్షల రూపాలు వారి ఖాతాల్లో జమ చేయడం జరిగింది. స్రీ శక్తి పథకాన్ని ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఆగస్టు 15 వ తేదీ ప్రారంభించింది. స్రీ శక్తి పథకంతో ఆటో డ్రైవర్స్ ఇబ్బంది పడుతున్నారని సీఎం చంద్రబాబు నాయుడు ఆటో డ్రైవర్ల సేవ పథకాన్ని ప్రకటించారు. ఎన్నికల హామీల్లో లేకున్నా ఈ పథకాన్ని అమలు చేస్తున్న ఘనత సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకులు లోకేష్ లకు దక్కుతుంది. ఏడాదికి 15 వేల రూపాయలు ఆటో డ్రైవర్ల సేవ పథకం కింద ప్రభుత్వం ఇస్తోంది. గత వైసీపీ ప్రభుత్వం ఎన్నికల హామీగా ప్రకటించి కేవలం పదివేల రూపాయలు మాత్రమే ఇచ్చింది. అర్హులైన ఎంతో మంది ఆటో డ్రైవర్లకి వైసీపీ అన్యాయం చేసింది. ఆటో డ్రైవర్స్‌కు ఏదైనా సమస్యలు ఉంటే అధికారులతో చర్చించి పరిస్కరిస్తామని, రాష్ట్రాభివృద్ధే ధ్యేయంగా సీఎం చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, యువ నాయకులు నారా లోకేష్ లు కృషి చేస్తున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, తిరుపతి కమిషనర్, ఏపీజీ అండ్ బిసి చైర్మన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ గొల్ల నరసింహ యాదవ్, హస్తకళల అభివృద్ధి చైర్మన్ పసుపులేటి హరిప్రసాద్, డిప్యూటీ మేయర్ ఆర్ సి మునికృష్ణ, నాయి బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, నాయకులు పాల్గొన్నారు.

# దిగ్విజయంగా ఆటో డ్రైవర్ల ర్యాలీ

## ఆటో డ్రైవర్ల ఆనందం ... కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు




**బైరెడ్డిపల్లి – ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలలో భాగంగా ఆటో డ్రైవర్లకు ఆర్థిక చేయుతను అందించేందుకు ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఆటో డ్రైవర్ల సేవలో కార్యక్రమం పలమనేరులో దిగ్విజయంగా సాగింది. ఆ మేరకు కూటమి నాయకులతో పాటు అధికార యంత్రాంగం ఈ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. పట్టణంలోని అగ్రికల్చర్ మార్కెట్ యార్డ్ వద్దనున్న ఎన్టీఆర్ విగ్రహానికి పూజలు నిర్వహించిన అనంతరం చిత్తూరు డిసిసిబి చైర్మన్ అమాస రాజశేఖర్ రెడ్డి జెండా ఊపి ఆటో ర్యాలీని ప్రారంభించారు. మార్కెట్ యార్డ్ నుంచి అంబేద్కర్ సర్కిల్ కు చేరుకుని అంబేద్కర్‌కు నివాళులర్పించిన అనంతరం గంగవరం మండలంలోని మదర్ తెరిసా కళాశాల వరకు ర్యాలీ కొనసాగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... డ్రైవర్ల కష్టాలు తెలిసిన సీఎం చంద్రబాబు గారు గొప్ప నిర్ణయం తీసుకున్నారన్నారు. "ఆటో డ్రైవర్ సేవలో" పథకం ద్వారా ప్రతి ఆటో కార్మికుడికి ఏడాదికి రూ.15,000 చొప్పున ఆర్థిక సాయం అందించడం జరుగుతుందన్నారు. కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఏడాదిన్నరలోనే అన్ని కార్యక్రమాలు అమలు చేయడం సంతోషించదగ్గ విషయమన్నారు. చెప్పినవి చెప్పనవి చేసి చూపే ఏకైక నాయకుడు చంద్రబాబని ఆయనకున్న దూర దృష్టి కారణంగా నేడు రాష్ట్రం అన్ని రంగాలలో పరుగులు పెడుతోందని కొనియాడారు. మనందరి భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలంటే మునుముందు కూటమి ప్రభుత్వానికి అందరి మద్దతు ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో పలమనేరు నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్, డిఆర్డిఏ పీడీ శ్రీదేవి, ఎం వి.ఐ.మధుసూదన్, మున్సిపల్ కమిషనర్ ఎన్ వి రమణ రెడ్డి, ఏఎంసి చైర్మన్ రాజన్న, నాయకులు ఆర్. వి. బాలాజీ, రంగనాథ్, కిషోర్ గౌడ్, సోమశేఖర్ గౌడ్, ఆనంద, నాగరాజు రెడ్డి, కుట్టి, సుబ్రహ్మణ్యం గౌడ్, ఖాజా, నాగరాజు, రాంబాబు, మదన్, శ్రీధర్, బిఆర్సీ కుమార్, జనసేన నాయకులు దిలీప్ కుమార్ దిలీప్ కుమార్, నాగరాజు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లులతో పాటు ఆటో యూనియన్ లీడర్లు మురుగ, శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ప్రజల రాకపోకలలో ఆటో డ్రైవర్లది కీలక పాత్ర

## - 3499 మంది ఆటో కార్మికులకు రూ. 5.15 కోట్ల లబ్ధి - తిరుపతి ఆర్డీవో రామ్మోహన్




**చంద్రగిరి – ఆంధ్రనాడు, అక్టోబర్ 4:** ప్రజల రాకపోకలలో ఆటో డ్రైవర్లది కీలక పాత్ర అని తిరుపతి ఆర్డఓ, చంద్రగిరి నియోజకవర్గ ప్రత్యేక అధికారి రామ్మోహన్ అన్నారు. శనివారం చంద్రగిరిలో ఎమ్మెల్యే పులివర్తి నాని సూచనల మేరకు ఆర్డీవో రామ్మోహన్ అధ్యక్షతన కూటమి పార్టీల నాయకుల ఆధ్వర్యంలో కరపత్రాలను ఆవిష్కరించి, వాహన మిత్ర కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రగిరి నియోజకవర్గంలోని 3499 మంది ఆటో కార్మికులకు 5.15 లక్షల రూపాయలను దసరా కానుకగా ప్రభుత్వం లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు జమ చేసిందన్నారు. ఆటో కార్మికులకు ఇతోధికంగా జీవనోపాధి కల్పించటం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతి ఆటో కార్మికుడికి ప్రతి ఏటా దసరాకు 15 వేల రూపాయలు అందజేయనున్నట్లు ఆయన పేర్కొన్నారు. తిరుపతి రూరల్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ఏ ఈశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదని చేతల ప్రభుత్వమని అన్ని వర్గాల వారికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలోని మహిళల కోసం ప్రభుత్వం మహిళ శక్తి పథకం ప్రవేశపెట్టి ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణాన్ని కల్పించిందని చెప్పారు. ఎన్నికల సమయంలో చెప్పినవి చెప్పనివి ఎన్నో పథకాలను కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో అమలు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం ఆటో కార్మికులకు మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. ఆటో కార్మికులకు ప్రభుత్వం పథకం ప్రారంభించిన వెంటనే బ్యాంకు ఖాతాలకు జమ కావడంతో ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం ఆటో, టాక్సీ, క్యాబ్, యజమానులు, కార్మికులు, టిడిపి నాయకులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చంద్రగిరి తాశీల్దార్ శివరాం సుబ్బయ్య, రవాణా శాఖ అధికారి శ్రీనివాసరావు, మార్కెట్ కమిటీ చైర్మన్ ఎస్ గౌస్ బాషా, రామచంద్రాపురం సింగల్ విండో చైర్మన్ చేకూరి జనార్దన్ చౌదరి, వి.రమేష్ రెడ్డి, ఏ.బాలకృష్ణ, సక్కూరి ధనంజయ రెడ్డి, బిజెపి నాయకులు పురుషోత్తమ నాయుడు, జనసేన పార్టీ అధ్యక్షుడు తాపసి మురళీధర్ రెడ్డి, హరి, ఆటో కార్మిక సంఘాల నాయకులు, కూటమి పార్టీల నాయకులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# కెనమాకులపల్లి పంచాయతీకి స్వచ్ఛ ఆంధ్ర అవార్డు



**శాంతిపురం – ఆంధ్రనాడు, అక్టోబర్ 4:** మండల పరిధిలోని కెనమాకులపల్లి గ్రామపంచాయతీ, స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర స్థాయి అవార్డు కి ఎంపిక కాబడినది అని 6 వ తేదీ విజయవాడలో జరిగే రాష్ట్ర స్థాయి స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా అవార్డు ప్రధానం చేపడుతుందని, ఎంపీడీవో ఏ.పీ.ఆర్.కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ శాంతిపురం లోని అన్ని గ్రామాలను చెత్త రహిత గ్రామాలుగా చేయుటకు, ప్రజల భాగస్వామ్యంతో స్వచ్ఛ శాంతిపురం మండలంగా తీర్చిదిద్దుటకు కార్యాచరణ ప్రణాళికను తయారు చేసినట్లు తెలిపారు. దీనికి గాను 80 లక్షల విలువతో ప్రతి గ్రామ పంచాయతీకి, మూడు లక్షల విలువగల ఎలక్ట్రికల్ ఆటోలు మంజూరు చేశారని తెలిపారు. ప్రతి గ్రామ పంచాయతీలోనూ అవసరం మేరకు క్లాప్ మిత్రాలను నియమించుకుని మండలం మొత్తం గా 60 మంది క్లాప్ మిత్రాలను నియమించుకున్నారని వీళ్ళకి ఆర్థిక సంఘం నిధుల ద్వారా ఎటువంటి ఇబ్బంది లేకుండా గౌరవ వేతనం చెల్లించుటకు సుమారు రూ.50 లక్షల అందుబాటులో ఉందన్నారు. గ్రామాలలో శిధిలావస్థలో ఉన్నటువంటి తయారీ కేంద్రాలను రూ.10 లక్షల జడ్పీ, గ్రామపంచాయతీ నిధులతో మరమ్మత్తులు చేసి, వినియోగంలోకి తెచ్చామని తద్వారా ప్రతిరోజు ఇంటింటి నుండి చెత్త సేకరణ చేసి తడి, పొడి చెత్తను వేరుపరిచి సంపద తయారి కేంద్రాలలో సేంద్రీయ ఎరువుల తయారీ ఒక నిరంతర ప్రక్రియగా చేపట్టి, నవంబర్ 15 వ తేదీ నుండి రైతులకు విక్రయించుకొనుటకు చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. ప్రజలు, ప్రజా ప్రతినిధుల భాగస్వామ్యంతో ఐటీసీ స్వచ్ఛంద సంస్థ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించి మండలంలోని అన్ని గ్రామాలను స్వచ్ఛ గ్రామాలుగా తీర్చిదిద్దుటకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, జిల్లా కలెక్టర్, కడ ప్రాజెక్టు డైరెక్టర్ పర్యవేక్షణలో జరుగుతున్నట్లు ఎంపీడీవో తెలిపారు.

# పుంగనూరు రాతి మసీదు భూములను రక్షించండి



**చౌడేపల్లి – ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** పుంగనూరు రాతి మసీదు భూములను రక్షించాలని ముస్లిం మైనార్టీ సోదరులు పలువురు కోరారు. ఈ మేరకు శనివారం స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు ప్రసంగిస్తూ మండలంలోని కాటిపేరు పంచాయతీ గురు మర్దనపల్లిలో పుంగనూరు రాతి మసీదుకు సంబంధించిన భూములు 496 ఎకరాలు ఉన్నాయని, వాటిలో కొందరు రైతులు శతాబ్దాల తరబడి కౌలుకు సాగు చేసుకుంటున్నారని వారు అన్నారు. ప్రతి సంవత్సరం రాతి మసీదు కోసం రైతులు ధాన్యం, ధనం ఇచ్చేవారన్నారు. అయితే కొందరు స్వార్ధపరులు రాతి మసీదు భూములను కాజేయాలని కలుస్తున్నారని స్థానికంగా ఉన్న దళారీలతో చేతులు కలిపి కొన్ని తప్పుడు విక్రయ పత్రాలను సృష్టించి ఆ భూముల నందు కంచ వేయాలని చూస్తున్నారని అన్నారు. పుంగనూరు జమీందారు నుంచి రాతి మసీదు భూములపై సర్వహక్కులు ఉన్నట్లుగా తమ వద్ద రికార్డులు ఉన్నాయని, అయితే కొందరు తప్పుడు పత్రాలు సృష్టించి కోట్లాది రూపాయలు విలువ చేసే భూములను స్వాహా చేయాలని చూస్తున్నారని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు. భూములు అన్యాక్రాంతం కాకుండా సర్వే చేసి పుంగనూరు రాతి మసీదు భూములను పరిరక్షించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు రాతి మసీదు ముస్లిం మైనార్టీ సోదరులు, గురువర్ధనపల్లి కౌలు, రైతులు పాల్గొన్నారు.

## తెల్లనీళ్లపల్లిని సందర్శించిన శాప్ చైర్మన్ రవి నాయుడు



**చౌడేపల్లి – ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** మండలంలోని గడ్డంవారి పల్లి పంచాయతీ తెల్లనీళ్లపల్లిని శాప్ చైర్మన్ రవి నాయుడు సందర్శించారు. తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు గువ్వల రమేష్ రెడ్డి ఇంటికి ఆయన వచ్చారు. ఆయనను గువ్వల రమేష్ రెడ్డి సాదరంగా ఆహ్వానించారు. పుష్ప గుచ్చమిచ్చి దుశాలవాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం కూటమి ప్రభుత్వంలో అమలవుతున్న ప్రజా రంజక పథకాలపై సమీక్షించారు. ముఖ్యంగా క్రీడల కోసం ప్రభుత్వం చేస్తున్న కృషిని ఇరువురు చర్చించుకున్నారు. ఈ కార్యక్రమంలో పుంగనూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు మాధవరెడ్డి, నాయకులు బోయకొండ సుబ్బు, ఎనమసానిపల్లి నాగరాజు రెడ్డి, సుదర్శన్ రెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటరమణ, సోషల్ మీడియా ప్రతినిధి కళ్యాణ్, పవన్, అర్జున్ రాయల్, పాలెం రెడ్డి సోము, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## చౌడేశ్వరమ్మ విగ్రహ ప్రతిష్ఠాపణ

### - రాష్ట్ర నాయకులు రెడ్డెమ్మ, కృష్ణమూర్తి



**బైరెడ్డిపల్లి – ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** మండలంలోని రామాపురం గ్రామంలో నూతనంగా చౌడేశ్వరమ్మ ఆలయం నిర్మించి, అమ్మవారి విగ్రహా ప్రతిష్టాపన శనివారం వైకాపా ఉపాధ్యక్షులు రామరాజు రెడ్డి, గ్రామస్థుల ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర నాయకులు రెడ్డెమ్మ, కృష్ణమూర్తి, జడ్పీ ఛైర్మన్ గోవిందప్ప, శ్రీనివాసులు, గ్రామస్థులు పాల్గోన్నారు.

## వృద్ధాశ్రమంలో అన్నదానం



**కార్వేటి నగరం – ఆంధ్రనాడు, అక్టోబర్ 4:** మండల కేంద్రము లోని రాస్ వృద్ధాశ్రమంలో కార్వేటినగరానికి చెందిన ఉమాపతి రెడ్డి కుమారులు కిషోర్,కిరణ్ కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో మూడవ శనివారం సందర్భంగా వృద్ధులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. అనంతరం పండ్లు స్వీట్లు పంచిపెట్టారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు రేషిత రెడ్డి, దీపిక రెడ్డి, టెండూల్కర్, నిర్వాహకులు ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.

## బోయకొండ గంగమ్మకు హుండీ ఆదాయం రూ.62.21 లక్షలు



**చౌడేపల్లి – ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** శక్తి క్షేత్రం బోయకొండ గంగమ్మ ఆలయంలో శనివారం నిర్వహించిన హుండీ లెక్కింపు ద్వారా రూ.62,21,142 లు ఆదాయంగా సమకూరినట్లు ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం తెలిపారు. ఆలయంలో నిర్వహించిన హుండీ లెక్కింపులో నగదు తో పాటు 72 గ్రాముల బంగారం, 75 గ్రాముల వెండి, ఇతర దేశాల కరెన్సీ అమ్మవారికి భక్తులు కానుకలుగా వేశారన్నారు. అదేవిధంగా కొండకిందగల రణభేరి గంగమ్మ దేవస్థానం హుండీ ద్వారా రూ 46 310 లు ఆదాయంగా సమర్పిరిందన్నారు. ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ చిట్టెమ్మ, ఆలయ అధికార, అర్చక సిబ్బంది పాల్గొన్నారు.

# ఆటో డ్రైవర్లకు అండగా కూటమి ప్రభుత్వం

**- ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ 100 ఆటోలతో తంబళ్లపల్లెలో భారీ ర్యాలీ**
**- సూపర్ సిక్స్ పథకాలన్నీ అమలు చేస్తున్నాం**
**- పథకంతో నియోజకవర్గంలో 870 మంది డ్రైవర్లకు రూ.1.35 కోట్ల లబ్ధి**





**తంబళ్లపల్లి - ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా ఆటో, మ్యాక్సీ, మోటార్ క్యాబ్ డ్రైవర్లకు కూటమి ప్రభుత్వం అండగా నిలబడిందని తంబళ్లపల్లి నియోజకవర్గ పరిశీలకులు దినేష్ రెడ్డి అన్నారు. శనివారం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జ్ జయచంద్ర రెడ్డి ఆదేశాలతో తంబళ్లపల్లిలో ఆటో డ్రైవర్ల సేవలో పథకం ప్రారంభోత్సవంలో పాల్గొన్నారు. టీడీపీ నియోజకవర్గ సమన్వయ కర్త సీడ్ మల్లికార్జున నాయుడు, పరిశీలకులు సోమశేఖర్, రెడ్డెప్ప రెడ్డి, కూటమి నాయకులు, అధికారులతో కలసి ఆటో డ్రైవర్ల సేవలో పథకంలో భాగంగా నియోజకవర్గంలో 870మంది డ్రైవర్లకు రూ.1.35కోట్ల చెక్కును పంపిణీ చేసారు. తొలుత కూటమి ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ తంబళ్లపల్లెకు సమీపంలోని హైస్కూల్ వద్ద నుంచి ఎంపీడీఓ కార్యాలయం వరకు 100 ఆటోలతో భారీ ర్యాలీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా కూటమి ప్రభుత్వం పాలన చేస్తోందన్నారు. అప్పుల్లో ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు సూపర్ సిక్స్ పథకాలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటోందన్నారు. అధికారలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే వంద శాతం సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత దేశంలోనే ఒక్క ఏపీలో కూటమి ప్రభుత్వానికి దక్కిందన్నారు. అర్హులైన ఆటో, మ్యాక్సీ, మోటార్ క్యాబ్ డ్రైవర్లందరి ఖాతాల్లో

నేడు రూ.15వేలు చొప్పున ప్రభుత్వం జమ చేసిందన్నారు. నియోజకవర్గంలో 870మంది డ్రైవర్లు ఆటో డ్రైవర్ల సేవలో పథకం ద్వారా రూ.1,30,50,000 లబ్ధి పొందారన్నారు. అందరూ ప్రభుత్వా సాయాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికాభివృద్ధి సాదించాలన్నారు. అర్హులై ఉండి నగదు జమ కానివారు అధికారులను సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్టీఓ శివలింగప్ప, నియోజకవర్గ ప్రత్యేక అధికారి అమరనాథ రెడ్డి, ఏఓ థామస్ రాజ, తెలుగు యువత రాజంపేట పార్లమెంటు ఉపాధ్యక్షులు దేరంగుల చంద్ర, టీడీపీ మండలాధ్యక్షుడు రెడ్డెప్ప రెడ్డి, రాష్ట్ర బీసీ ఉపాధ్యక్షులు తులసీధర్ నాయుడు, బీసీ సెల్ రాజంపేట పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి సోమశేఖర్, క్లస్టర్ ఇంచార్జ బేరి శ్రీనివాసులు, యూనిట్ ఇంచార్జ్ కాలా నారాయణ, తెలుగు యువత నియోజకవర్గ కార్యనిర్వాహక కార్యదర్శి నరసింహులు, పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి మ్యూజికల్స్ శివ, మండల బీసీ నాయకులు వీరాంజనేయులు, వార్డు సభ్యులు జగదీష్, సిద్దమ్మ, వెంకటరమణ, జనసేన నాయకులు ఎద్దుల నరసింహులు, అన్ని గ్రామాల టీడీపీ అధ్యక్షులు, ఆరు మండలాల ఆటో డ్రైవర్లు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# నవ సమాజ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడిగా తలారి సూరి బాబు



**కేవీబీపురం - ఆంధ్రనాడు, అక్టోబర్ 4:** నవ సమాజ ఫెడరేషన్ (ఎన్.ఎస్.ఎఫ్) ఆంధ్రప్రదేశ్ నూతన అధ్యక్షుడిగా తలారి సూరిబాబు ను నియమించినట్లు వ్యవస్థపాక జాతీయ అధ్యక్షులు నీరుగట్టు నగేష్ ఉత్తర్వులు జారీ చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులుగా నియమితులైన తలారి సూరి బాబు మాట్లాడుతూ సంస్థ ద్వారా ప్రజలకు పలు సేవా కార్యక్రమాలు నిర్వర్తిస్తామని అందుకొరకు సామాజిక భావజాలం కల్గిన యువత ముందుకొచ్చి జిల్లాల వారిగా కమిటీలలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి భాగస్వామ్యం కావాలని కోరారు. నాపై నమ్మకం ఉంచి ఇంతటి బాధ్యతలను అప్పగించిన జాతీయ అధ్యక్షులకు, రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

# హత్యాయత్నం కేసులో రెండో నిందితుడు లారెన్స్ అరెస్టు



**సత్యవేడు - ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** సత్యవేడు పోలీస్ స్టేషన్లో నమోదైన హత్యాయత్నం కేసుకు సంబంధించి రెండో నిందితుడు లారెన్సు (30) స్థానిక పోలీస్ అధికారులు అరెస్టు చేశారు. శనివారం సత్యవేడు పట్టణం చెన్నై మార్గంలో మదరపాకం క్రాస్ వద్ద వాహనాలు తనిఖీ నేపథ్యంలో పరార్లో ఉన్న లారెన్సు అదుపులో తీసుకున్నారు. దీంతో రెండో నిందితుడు లారెన్స్ స్థానిక పోలీస్ స్టేషన్లో మీడియా ముందు ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా సబ్ ఇన్స్పెక్టర్ రామస్వామి మాట్లాడుతూ సదాశివంపై జరిగిన హత్యాయత్నం సంబంధించి సెప్టెంబర్ 20వ తేదీ కేసు నమోదు అయిందన్నారు. ఇందులో భాగంగానే మొదటి నిందితుడు సీమాన్ను ఇదివరకే అరెస్టు చేసి రిమాండ్ కు పంపడం జరిగిందని, అయితే రెండో నిందితుడు లారెన్స్ పరారైన నేపథ్యంలో దీనిపై గాలింపు చేపట్టామన్నారు. ఈ క్రమంలో శనివారం మాదరపాకం క్రాస్ వద్ద రెండో నిందితుడు లారెన్సు అదుపులోకి తీసుకున్నామన్నారు. సత్యవేడు పట్టణం దళితవాడు చెందిన మొదటి నిందితుడు సీమానుకు రెండో నిందితుడు లారెన్స్ స్వయాన అన్న అన్నారు. నిందితుడు లారెన్సు కోర్టులో హాజరుపరచగా న్యాయమూర్తి రిమాండ్ విధించినట్టు సబ్ ఇన్స్పెక్టర్ రామస్వామి చెప్పారు. కాగా పుత్తూరు డి.ఎస్.పి ఆదేశాల మేరకు సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడు సూచనల మేరకు హత్యాయత్నం కేసుకు సంబంధించిన ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. మండలంలో ఎటువంటి అసాంఘిక కార్యక్రమాలకు, రౌడీయిజానికి తావు లేదని సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళి నాయుడు స్పష్టం చేశారు. ఎవరైనా చట్ట విరుద్ధంగా ప్రవర్తించే తోక జాడిస్తే పరిణామాలు తీవ్రంగా ఉంటుందని హెచ్చరించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపట్ల చట్ట పరిధిలో చర్యలు తప్పవు అన్నారు. ఆకతాయిలు, రౌడీలు వల్ల ఇబ్బందులు ఎదురైతే ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్కు వచ్చి ఫిర్యాదు చేస్తే చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని సర్కిల్ ఇన్స్పెక్టర్ మురళినాయుడు స్పష్టం చేశారు.


## 5 నుంచి 7 వరకు
# శ్రీ పట్టాభిరామ స్వామివారి ఆలయంలో పవిత్రోత్సవాలు



**తిరుపతి - ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** అన్నమయ్య జిల్లా వాల్మీకిపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభిరామ స్వామి వారి ఆలయంలో అక్టోబర్ 05 నుండి 07 వ తేదీ వరకు వార్షిక పవిత్రోత్సవాలు వేడుకగా నిర్వహిస్తారు. ఈ సందర్భంగా ఆలయంలో అక్టోబర్ 04 వ తేదీన అంకురార్పణ చేపట్టారు. 05 వ తేదీన పవిత్ర ప్రతిష్ఠ, స్నపన తిరుమంజనం, 06 వ తేదిన పవిత్ర సమర్పణ, 07 వ తేదిన మహా పూర్ణాహుతి, చక్రస్నానం నిర్వహిస్తారు. అనంతరం తిరుచ్చి వీధి ఉత్సవం చేపడుతారు. ఈ ఉత్సవాల సందర్భంగా పవిత్రోత్సవాల్లో పాల్గొన దలచిన భక్తులు ఒక టిక్కెట్టుకుగాను రూ.300 లు చెల్లించాల్సి ఉంటుంది. ఒక టిక్కెట్టుకు ఇద్దరిని అనుమతిస్తారు.

**సంక్షిప్త సమాచారం :** పరమాత్ముని శాస్త్రోక్తముగా అర్చించుట బ్రహ్మాది దేవతలకు కూడా సాధ్యము కాని పని. అజ్ఞానులమ్కెన, అశక్తులమ్కెన, అల్పజ్ఞులమ్కెన మనచే చేయబడు అర్చన మంత్రహీనం, ద్రవ్యహీనం, భక్తిహీనం, శ్రద్ధాహీనం, క్రియాహీనం అవుతుంది. ఆగమోక్తంగా జరుపు నిత్యం, వారం, మాసం, పక్షం, నక్షత్రం, సంవత్సరములలో జరుగు అర్చన, స్నపన, ఉత్సవ, విశేష పూజాదులలో తెలిసీ తెలియని దోషాలు సంభవిస్తే అది సంపూర్ణ ఫలితము నివ్వదు. శ్రీపట్టాభిరామ స్వామి వారికి చేయు అర్చనాదోషములతో పాటు, అన్ని దోషములు నివారింపచేయునది, సర్వాభీష్టములను, అందించునది, యజ్ఞఫలమును ప్రసాదించునది, మన ఆత్మశరీరం ఇంద్రియములు వాక్కు, కర్మలను పవిత్రములుగా చేయునది పవిత్రోత్సవము. తిరుమల తిరుపతి దేవస్థానముల ఆధ్వర్యంలో శ్రీ పట్టాభిరామ స్వామివారికి ఈ పవిత్రోత్సవసేవ అత్యంత వైభవంగా నిర్వహించాలని నిర్ణయించింది. ఈ ఉత్సవంలో అంకురార్పణం, యాగశాలలో వైదిక కార్యక్రమాలు, పవిత్ర ప్రతిష్ట, విశేష హెూమం, పవిత్ర సమర్పణ, వీధి ఉత్సవం, పూర్ణాహుతి అను వైదిక కార్యక్రమాలను నిర్వహిస్తారు.

# మిట్స్‌లో ఆటోమొబైల్ ఒలింపియాడ్ 2025




**కురబలకోట - ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీ (మదనపల్లె ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్స్‌లో న్యూఢిల్లీలోని ఆటోమోటివ్ స్కిల్స్ డెవలప్‌మెంట్ కౌన్సిల్ సహకారంతో నేషనల్ ఆటోమొబైల్ ఒలింపియాడ్ 2025 ను నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ అన్నారు. ఈ కార్యక్రమానికి కీర్తి అరోరా, ప్రాజెక్ట్ లీడ్, తృప్తిమాయి లెంకా, డిప్యూటీ లీడ్ పాల్గొన్నారు. కార్యక్రమంలో కీర్తి అరోరా మాట్లాడుతూ నేషనల్ ఆటోమొబైల్ ఒలింపియాడ్ అనేది వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆటోమొబైల్ రంగం పట్ల జ్ఞానం, మక్కువతో యువ మనస్సులను రగిలించే లక్ష్యంతో ఉన్న ప్రతిష్టాత్మక వేదిక అని అన్నారు. ఈ ఎడిషన్ ఈ ప్రాంతంలోని పాఠశాలల నుండి ఉత్సాహభరితమైన భాగస్వామ్యాన్ని ఏర్పరచడమే కాకుండా పాఠశాల లోని స్కూల్ విద్యార్థులు కు పోటీ, ఆవిష్కరణల వాతావరణంలో తీసుకువేల్లడానికి ఒక మంచి వేదిక అని అన్నారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ డాక్టర్ రామనాథన్ మాట్లాడుతూ 6 వ తరగతి నుంచి 12 వ తరగతి చదువుతున్న యువ విద్యార్థులు ఆటోమొబైల్ రంగంలో తమ ప్రతిభను, ఆసక్తిని ప్రదర్శించడానికి ప్రోత్సహించడమే కాకుండా, పరిశ్రమ సహకారాలు, జ్ఞాన - భాగస్వామ్య చొరవల ద్వారా భవిష్యత్తుకు సిద్ధంగా ఉంచడానికి ఈ కార్యక్రమం నిర్వహించామని అని అన్నారు. విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా ఈ కార్యక్రమం లో పాల్గొన్నట్లు ఆయన అన్నారు. ఆటోమోటివ్ నైపుణ్యాలను ప్రోత్సహించడం, విద్యా, పరిశ్రమల వారధి, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, నైపుణ్యం కలిగిన శ్రామిక శక్తిని నిర్మించడం, భారతదేశంలో పెరుగుతున్న ఆటోమోటివ్ రంగానికి భవిష్యత్తుకు సిద్ధంగా ఉన్న ప్రతిభను అభివృద్ధి చేయడం, కెరీర్ అవకాశాలకు, పరిశ్రమ నిపుణులతో పరస్పర చర్యకు అవకాశం కల్పించడం ముఖ్య ఉదేశ్యం అని ఆయన అన్నారు. కార్యక్రమంలో కో-ఆర్డినేటర్ డాక్టర్ స్వప్నిల్ జైస్వాల్, సాక్ కో ఆర్డినేటర్ డాక్టర్ హేమంత తదితరులు పాల్గొన్నారు.

# అంబేడ్కర్ విగ్రహం ఎదుట వైసీపీ నిరసన

**- అక్రమ కేసులకు భయపడే ప్రసక్తే లేదు**
**- మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి**



**కార్వేటినగరం - ఆంధ్రనాడు, అక్టోబర్ 4:** వెదురుకుప్పం మండలంలోని దేవలంపేట లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహం వద్ద వైఎస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత డా బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి నిప్పు పెట్టిన దుండగులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. దళిత సంఘాల పోరాటాలకు భయపడి వెను వెంటనే విగ్రహాన్ని ఏర్పాటు చేశారన్నారు. మాజీ డిప్యూటీ సీఎం నారాయణస్వామి మాట్లాడుతూ అధికారులు నిందితులను వదిలేసి ప్రతిపక్ష పార్టీ నాయకుల పైన వేధింపులు గురి చేస్తున్నారని ఆరోపించారు. అక్రమ కేసులకు భయపడే ప్రసక్తేలేదని రాబోయే ఎన్నికల్లో వైసీపీ అధికారంలోకి వస్తుందని హెచ్చరించారు. శిలాఫలకాలను ధ్వంసం చేయడం హేయమైన చర్యని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి ఎంపీ గురుమూర్తి, మాజీ చిత్తూరు ఎంపీ రెడ్డెప్ప, చిత్తూరు నియోజకవర్గ ఇంచార్జి విజయానంద రెడ్డి, జీడి నెల్లూరు వైసిపి ఇంచార్జి కృపాలక్ష్మి, మండల అధ్యక్షులు శేఖర్ రాజు, రైతు విభాగం జాయింట్ సెక్రెటరీ చందు రాజు, తదితరులు పాల్గొన్నారు.

# శని మహా ప్రదోష పూజలు



**నాగలాపురం - ఆంధ్రనాడు, అక్టోబర్ 04:** నాగలాపురం మండలం సూరుటు పల్లి గ్రామంలో వెలిసి ఉన్న శ్రీ సర్వమంగళ సమేత శ్రీ పల్లికొండేశ్వర స్వామి దేవస్థానంలో శనివరం శని మహా ప్రదోష పూజలు నిర్వహించారు. శని ప్రదోషం సందర్భంగా శ్రీ నందీశ్వర స్వామికి, శ్రీ వాల్మీకేశ్వర స్వామి వారికి ఏకకాలంలో శని ప్రదోష పూజలు అత్యంత వైభవంగా నిర్వహించారు. అభిషేకం అనంతరం స్వామి అమ్మవార్లను, ప్రదోష నందీశ్వర స్వామి వారిని వివిధ పుష్పాలతో సుందరంగా అలంకరించి ధూప, దీప నైవేద్యములు, మహాదీపారాధనలు నిర్వహించారు. ఈ శని ప్రదోష పూజలకు ప్రసాదం, పుష్పాలంకరణ ఉభయ దారులుగా, హైదరాబాద్ కు చెందిన శ్రీ ప్రమీలరాణి రామకోటేశ్వర రావు కుటుంబ సభ్యులు, పల్లెవాడకు చెందిన చెంచురామ రెడ్డి, అలాగే నింద్రకు చెందిన శ్రీనివాస్ మిల్క్ ఉభయ దారులుగా వ్యవహారించారు. వారికి ఆలయ కార్యనిర్వహణాధికారిణి పి.లత ఆలయ మర్యాదలతో దర్శనం ఏర్పాట్లు చేసి స్వామి వారి ప్రసాదములు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు, భక్తులు పాల్గొన్నారు.

ANDHRANADU
TELUGU DAILY


ఆదివారం
05.10.2025

తిరుపతి – చిత్తూరు
అన్నమయ్య– అనంతపురం
ఆంధ్రనాడు

# వన్డే జట్టు పగ్గాలూ శుభ్‌మన్‌కే

## - రోహిత్, కోహ్లి పునరాగమనం - ఆస్ట్రేలియా పర్యటనకు జట్టు ప్రకటన

**ముంబయి:** అజిత్ అగర్కార్ సారథ్యంలోని బిసిసిఐ సెలెక్షన్ కమిటీ ఆస్ట్రేలియా పర్యటనకు టీమిండియా జట్లను ప్రకటించింది. కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్, వైస్ కెప్టెన్‌గా శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు అప్పగిస్తున్నట్లు తెలిపారు. అజిత్ బిసిసిఐ సెలెక్షన్ కమిటీ అహ్మదాబాద్‌లో శనివారం సమావేశమై.. ఆసీస్ పర్యటనకు జట్లను వేర్వేరు ప్రకటించింది. 2027 దక్షిణాఫ్రికా, జింబాబ్వే వేదికగా జరిగే వన్డే ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకొని యువ క్రికెటర్లకు పెద్ద పీట వేసినట్లు అజిత్ అగార్కర్ తెలిపారు. ఈ సమావేశానికి హెడ్‌కోచ్ గౌతమ్ గంభీర్, బిసిసిఐ కార్యదర్శి దేవజిత్ సైకియా హాజరయ్యారు. ఆస్ట్రేలియాతో అక్టోబర్ 19 నుంచి వైట్‌బాల్ సిరీస్ ప్రారంభం కానుంది. ఈ ఏడాది మార్చిలో జరిగిన ఛాంపియన్ ట్రోఫీ తర్వాత రోహిత్, కోహ్లి తిరిగి టీమిండియా వన్డే జట్టులో చోటు దక్కించుకున్నారు. ఇప్పటివరు వన్డే జట్టు వైస్ కెప్టెన్‌గా ఉన్న శుబ్‌మన్ గిల్..



రెగ్యులర్ కెప్టెన్‌గా ప్రమోషన్ పొందాడు. దీంతో రోహిత్ శర్మ స్థానాన్ని గిల్ భర్తీ చేయనున్నాడు. వన్డేల్లో గిల్ కంటే శ్రేయస్‌కు అనుభవం ఎక్కువగా ఉండడంతో అతడికి జట్టు పగ్గాలను అప్పగిస్తారని అందరూ ఊహించినా.. సెలెక్టర్లు శుభ్‌మన్ గిల్‌వైపే మొగ్గు చూపారు. మూడు ఫార్మాట్లలో ఒకే కెప్టెన్ ఉండాలనే ఉద్దేశ్యంతో అజిత్ అగార్కర్ అండ్ కో ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. అదే నిజమైతే రాబోయే రోజుల్లో టి20 పగ్గాలు కూడా అతడే చేపట్టే అవకాశముంది. ఈ పర్యటన ముగిసిన తర్వాత దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్ జట్లు భారత పర్యటనకు రానున్నాయి. ఈ దేశాలతో జరిగే వన్డే సిరీస్‌లలో రోహిత్, కోహ్లి ఆడతారని సెలెక్టర్లు ప్రకటించారు. ఆస్ట్రేలియాతో మూడు వన్డేల సిరీస్ అక్టోబర్ 19, 23, 25 న, ఐదు టి20ల సిరీస్ అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు జరగనుంది.

# టీమిండియా ఘన విజయం

## - రెండో ఇన్నింగ్స్‌లో వెస్టిండీస్ 142పరుగులకే పరిమితం
## - తొలి టెస్ట్‌లో ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో భారత్ గెలుపు

**అహ్మదాబాద్:** వెస్టిండీస్‌తో జరిగిన తొలి టెస్టులో టీమిండియా ఘన విజయం సాధించింది. అహ్మదాబాద్ వేదికగా జరిగిన తొలి టెస్ట్‌ను శుభ్‌మన్ గిల్ సేన రెండున్నర రోజుల్లోనే ముగించి, ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో గెలుపొందింది. బ్యాటింగ్, బౌలింగ్ విభాగాల్లో పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన శుభ్‌మన్ గిల్ సేన.. కరేబియన్ జట్టును ఏ దశలోనూ కోలుకోనీయలేదు. తొలుత బ్యాటింగ్‌కు దిగిన వెస్టిండీస్‌ను భారత బౌలర్లు కట్టడి చేశారు. దీంతో వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 162 పరుగులకే కుప్పకూలింది. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన టీమిండియా జట్టులో కేఎల్ రాహుల్, ధ్రువ్ జురెల్, రవీంద్ర జడేజా సెంచరీలతో కదం తొక్కారు.



కెప్టెన్ శుభ్‌మన్ గిల్ కూడా అర్ధసెంచరీతో రాణించడంతో భారతజట్టు 5 వికెట్ల నష్టానికి 448 పరుగులు చేసి ఇన్నింగ్స్‌ను డిక్లేర్ చేసింది. దీంతో టీమిండియాకు తొలి ఇన్నిం గ్స్‌లో 286 పరుగుల భారీ ఆధిక్యత లభించింది. శనివారం రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన వెస్టిండీస్ జట్టు బ్యాటర్లు మళ్లీ నిరాశపరిచారు. దీంతో వెస్టిండీస్ జట్టు 45.1ఓవర్లలో 146 పరుగులకే ఆలౌటైంది. దీంతో భారత్ ఇన్నింగ్స్ 140 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. విండీస్‌ను రెండో ఇన్నింగ్స్‌లో చుట్టేయడంలో స్పిన్నర్ రవీంద్ర జడేజా, పేసర్ మహమ్మద్ సిరాజ్ కీలక పాత్ర పోషించారు. సిరాజ్ 31 పరుగులిచ్చి 3 వికెట్లు, జడేజా 54 పరుగులకు 4 వికెట్లు తీసి విండీస్ పతనాన్ని శాసించారు. ఈ మ్యాచ్‌లో మొత్తంగా 7 వికెట్లు పడగొట్టిన సిరాజ్, తన అద్భుత ఫామ్‌ను కొనసాగించాడు. ఆల్‌రౌండ్ ప్రదర్శన కనబర్చిన రవీంద్ర జడేజాకు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ గెలుపుతో రెండు టెస్టుల సిరీస్‌లో భారత్ 1-0 ఆధిక్యంలో నిలిచింది. ఇరుజట్ల మధ్య రెండో, చివరి టెస్ట్ మ్యాచ్ అక్టోబర్ 10 నుంచి ఢిల్లీ వేదికగా జరగనుంది.

**నితీష్ కుమార్ కళ్లు చెదిరే క్యాచ్ :** తెలుగు తేజం నితీష్ కుమార్ రెడ్డి అద్భుతమైన కళ్లు చెదిరే క్యాచ్ పట్టి అందరిచేత ఔరా అనిపించుకున్నాడు. మూడో రోజు తొలి సెషన్‌లో చందర్‌పాల్ కొట్టిన బంతిని అందుకొనే క్రమంలో పక్కకు డైవింగ్ చేస్తూ సూపర్ క్యాచ్ పట్టారు. ఈ అద్భుతమైన క్యాచ్‌తో తేజ్‌నారా యణ్ చందర్‌పాల్ 8 పరుగులకే పెవిలియన్‌కు చేరాడు.

**స్కోర్‌బోర్డు: వెస్టిండీస్ తొలి ఇన్నింగ్స్:** 162ఆలౌట్
**భారత్ తొలి ఇన్నింగ్స్ :** 448/5డిక్లేర్డ్

**వెస్టిండీస్ రెండో ఇన్నింగ్స్:** క్యాంప్‌బెల్ (సి)సాయి సుదర్శన్ (బి)జడేజా 14, చంద్రపాల్ (సి)నితీశ్ రెడ్డి (బి)సిరాజ్ 8, అథంజే (సి అండ్ బి)సుందర్ 38, కింగ్ (సి)రాహుల్ (బి)జడేజా 5, ఛేస్ (బి)కుల్దీప్ 1, హెూప్ (సి)జైస్వాల్ (బి)జడేజా 1, గ్రీవ్స్ (ఎల్‌బి)సిరాజ్ 25, పియరీ (నాటౌట్) 13, వర్రికన్ (సి)గిల్ (బి)సిరాజ్ 0, లియనే (సి)సిరాజ్ (బి)జడేజా 14, సీల్స్ (సి అండ్ బి)కుల్దీప్ 22, అదనం 5. (45.1ఓవర్లలో ఆలౌట్) 146పరుగులు.

వికెట్ల పతనం: 1/12, 2/24, 3/34, 4, 35, 5/46, 6/92, 7/98, 8/98, 9/122, 10/146

**బౌలింగ్:** బుమ్రా 6-1-16-0, సిరాజ్ 11-2-31-3, జడేజా 13-3-54-4, కుల్దీప్ 8.1-3-23-2, సుందర్ 7-1-18-1.

# త్రిశతక మోత

## - వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ రెండో రోజే భారత్ పూర్తిగా పట్టు బిగించింది
## - ప్రత్యర్థిని మొదటి ఇన్నింగ్స్‌లో 162 పరుగులకే కూల్చిన ఆతిథ్య జట్టు.. ముగ్గురు బ్యాటర్లు జురెల్

**అహ్మదాబాద్:** వెస్టిండీస్‌తో తొలి టెస్ట్ రెండో రోజే భారత్ పూర్తిగా పట్టు బిగించింది. ప్రత్యర్థిని మొదటి ఇన్నింగ్స్‌లో 162 పరుగులకే కూల్చిన ఆతిథ్య జట్టు..ముగ్గురు బ్యాటర్లు జురెల్ (125), జడేజా (104 బ్యాటింగ్), కేఎల్ రాహుల్ (100) శతక మోత మోగించడంతో భారీ స్కోరు చేసింది. శుక్రవారం ఆట ఆఖరికి తొలి ఇన్నింగ్స్‌లో ఐదు వికెట్లకు 448 పరుగులు సాధించింది. 286 పరుగుల ఆధిక్యం కూడగట్టుకుంది.

ఓవర్‌నైట్ స్కోరు 121/2తో భారత్ రెండోరోజు మొదటి ఇన్నింగ్స్ కొనసాగించగా, కిందటిరోజు బ్యాటర్లు గిల్, రాహుల్ విండీస్ బౌలర్లను సునాయాసంగా ఎదుర్కొన్నారు. అర్ధ శతకం సాధించిన వెంటనే కెప్టెన్ గిల్ (50) స్పిన్నర్ చేజ్ బౌలింగ్‌లో స్వీప్ షాట్ కొట్టబోయి నిష్క్రమించాడు. గిల్, రాహుల్ రెండో వికెట్‌కు 98 పరుగులు జోడించారు.



మరోవైపు 57 పరుగుల వద్ద లైఫ్ దక్కించుకున్న రాహుల్ ఆపై జాగ్రత్తగా ఆడుతూ సెంచరీ పూర్తి చేశాడు. ఒక చేతితో బ్యాటు పైకెత్తి, మరో చేతి రెండు వేళ్లను నోటిలో ఉంచుకోవడం ద్వారా ఇటీవల పుట్టిన కుమార్తెకు ఈ సెంచరీని రాహుల్ అంకితమిచ్చాడు. కానీ వెంటనే స్పిన్నర్ వారికన్ బౌలింగ్‌లో రాహుల్ పెవిలియన్ చేరాడు.

# రిషభ్‌పంత్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన బీసీసీఐ

టీమ్‌ఇండియా వికెట్ కీపర్,బ్యాటర్ రిషభ్‌పంత్‌కు బీసీసీఐ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపింది. ఈ మేరకు బీసీసీఐ సోషల్ మీడియాలో పోస్ట్ పెట్టింది. '154 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లు 5,507 ఇంటర్నేషనల్ రన్స్, వికెట్ కీపర్‌గా, ఫీల్డర్‌గా ఇంటర్నేషనల్ క్రికెట్‌లో 250 డిస్మిసల్స్.. విన్నర్ ఆఫ్ 2024 ఐసీసీ టీ20 వరల్డ్ కప్, 2025 ఐసీసీ



ఛాంపియన్స్ ట్రోఫీ, ధైర్యవంతుడైన రిషభ్ పంత్‌కు పుట్టిన రోజు శుభాకాంక్షలు' అని బీసీసీఐ పోస్ట్ చేసింది. ఇటీవల ఇంగ్లాండ్‌తో అండర్సన్ – తెండూల్కర్ ట్రోఫీ సమయంలో పాదానికి తీవ్ర గాయం కావడంతో ఆసియా కప్‌లో పాల్గొనలేదు. అక్టోబర్ 19 నుంచి ప్రారంభం కానున్న ఆస్ట్రేలియా సిరీస్‌లో ఆడతాడో, లేదో తెలియాల్సి ఉంది.

# డబ్బింగ్ పనుల్లో 'ది రాజా సాబ్'



ప్రభాస్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'ది రాజా సాబ్'. మారుతి దర్శకత్వంలో ఈ సినిమా రాబోతోంది. పీపుల్స్ మీడియా ఫ్యాక్టరీ బ్యానర్‌పై టీజీ విశ్వప్రసాద్ నిర్మిస్తున్నారు. ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం జనవరి 9 న సంక్రాంతి కానుకగా ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. తాజాగా ఈ సినిమా నుంచి డబ్బింగ్ పనులు మొదలుపెట్టింది చిత్రయూనిట్. ఈ విషయాన్ని చిత్రబృందం ఎక్స్ వేదికగా ప్రకటించింది. ఈ సినిమాలో నిధి అగర్వాల్, మాళవిక మోహనన్, రిద్ధి కుమార్ కథానాయికలుగా నటిస్తున్నారు. బాలీవుడ్ నటుడు సంజయ్ దత్ కీలక పాత్ర పోషించారు. సప్తగిరి వీటీవీ గణేష్, ప్రభాస్ శ్రీనుతో పాటు బమ్మన్ ఇరానీ, తదితరులు ఇతర కీలక పాత్రలలో కనిపించనున్నారు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకం మీద టీజీ విశ్వప్రసాద్, ఆయన కుమార్తె కృతి ప్రసాద్ చిత్రాన్ని నిర్మిస్తున్నారు.

# మహాశక్తి గా నయనతార



నయనతార, దర్శకుడు సుందర్ సి దర్శకత్వంలో రూపొందిన 'మూకుతి అమ్మన్ పార్ట్ 1'కు సీక్వెల్‌గా పార్ట్ 2 రానుంది. వెల్స్ ఫిల్మ్ ఇంటర్నేషనల్, ఐవీ ఎంటర్‌టైన్‌మెంట్‌తో కలిసి పాన్ ఇండియా ఎంటర్‌టైనర్‌గా 'మూకుతి అమ్మన్ 2'ను నిర్మిస్తోంది. అవ్ని సినిమాక్స్ ప్రయివేటు లిమిటెడ్, రౌడీ పిక్చర్స్ సహ నిర్మాతలు. తెలుగు డబ్బింగ్ వెర్షన్ 'అమ్మోరు తల్లి'. దసరా సందర్భంగా 'మూకుతి అమ్మన్ 2' తెలుగు టైటిల్‌ని ప్రకటించారు నిర్మాతలు. 'మహాశక్తి' అనే టైటిల్‌ను పెట్టారు. నయనతార అమ్మవారి రూపంలో ఉన్న ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేశారు. నయనతార ప్రధాన పాత్రలోనూ, దునియా విజరు, రెజీనా కాసాండ్రా, యోగి బాబు, ఊర్వశి, అభినయ, రామచంద్ర రాజు, అజరు ఘోష్‌బీ సింగం పులి, విచ్చు విశ్వనాథ్, ఇనియా, మైనా నందిని మిగతా పాత్రల్లో నటిస్తున్నారు.

# 'కామ్రేడ్ కళ్యాణ్' షూటింగ్



కథానాయకుడు శ్రీ విష్ణు నటిస్తున్న కొత్త చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. వెంకట్ సమర్పణలో జానకిరామ్ మారెళ్ల దర్శకత్వం హిస్తున్నారు. స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్‌ఎల్‌పి బ్యానర్‌పై వెంకటకృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మిస్తున్నారు. టైటిల్‌ను పరిచయం చేస్తూ ప్రోమోను చిత్ర యూనిట్ విడుదల చేసింది. 1992లో ఆంధ్రా- ఒడిశా సరిహద్దులోని విశాఖ జిల్లా మాడుగుల గ్రామం నేపథ్యంలో సాగే కథతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నామని పేర్కొంది. శ్రీ విష్ణు ద్విపాత్రాభినయం చేస్తున్నారు. కథానాయికగా మహిమా నంబియార్ నటిస్తున్నారు. రాధికా శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమయే కీలక పాత్రలు పోషిస్తున్నారు. ప్రస్తుతం చిత్రీకరణ 50 శాతం పూర్తయ్యింది. దర్శకత్వం జానకిరామ్ మారెళ్ల, సమర్పణ కోన వెంకట్, నిర్మాతలు వెంకట కృష్ణ కర్నాటి, సీతా కర్నాటి, సంగీతం విజరు బుల్గానిన్, డీఓపీ సాయి శ్రీరామ్, ఎడిటర్ చోటా కె ప్రసాద్.

# 24 న బాలకృష్ణ 111వ చిత్రం ప్రారంభం



విజయదశమి శుభ సందర్భంగా ఎన్‌బీకే 111 వ చిత్ర ప్రారంభానికి నిర్మాతలు ముహూర్తం ప్రకటించారు. ఈనెల 24న గ్రాండ్ ఓపెనింగ్ వేడుక జరగనుంది. మొదటిసారిగా దర్శకుడు గోపీచంద్ మలినేని హిస్టారికల్ ఎపిక్ జోనర్‌లో సినిమా చేస్తున్నారు. 'వీరసింహారెడ్డి' హిట్ మూవీ తర్వాత బాలకృష్ణ, దర్శకుడు గోపీచంద్ మలినేనితో కలిసి చేస్తున్న రెండో చిత్రం ఇది. ప్రస్తుతం ప్రతిష్టాత్మక పాన్ - ఇండియా ప్రాజెక్ట్ 'పెద్ది'ని నిర్మిస్తున్న నిర్మాత వెంకట సతీష్ కిలారు నిర్మాణంలో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్ట్ ప్రస్తుతం ప్రీ-ప్రొడక్షన్ చివరి దశలో ఉంది.

# శ్రేష్ఠ్ బ్యానర్‌లో 'ఆర్యన్'



కోలీవుడ్ హీరో విష్ణు విశాల్ నటించిన 'ఆర్యన్' సినిమా తెలుగు థియేట్రికల్ రైట్స్‌ని శ్రేష్ఠ్ బ్యానర్ సొంతం చేసుకుంది. ప్రవీణ్ దర్శకత్వంలో రాబోతున్న ఈ మూవీని ఆర్యన్ రమేష్, సుబ్రా సమర్పణలో విష్ణు విశాల్ స్టూడియోస్ నిర్మిస్తోంది. ఇందులో శ్రద్ధా శ్రీనాథ్, వాణి భోజన్ హీరోయిన్లుగా నటిస్తున్నారు. డైరెక్టర్ సెల్వరాఘవన్ కీలక పాత్రలో కనిపించబోతున్నారు. సస్పెన్స్ థ్రిల్లర్‌గా తెరకెక్కిన ఈ చిత్రంలో విష్ణు విశాల్ పోలీస్ అధికారిగా కనిపించబోతున్నారు. అక్టోబర్ 31 న థియేటర్లలోకి రాబోతుంది. త్వరలోనే ట్రైలర్, ఆడియో లాంచ్ నిర్వహించబోతున్నట్లు చిత్రబృందం తెలిపింది.

Printed, Published Edited and Owned by M.HARIBABU, Printed at AKSHARA PRINTERS, 1st Floor, SSS Complex, Air Bypass Road, Tirupati Town, Tirupati District, A.P.,
Published at AKSHARA PUBLICATIONS, Tirupati, Editor : M.Hari Babu , Cell : 9490400684, RNI: 2009/28733